# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 16-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 308 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### అల్లు అర్జున్ ఆ రాత్రి జైలులో ఏం తిన్నాడు?

పుష్ప-2 సినిమా ప్రీమియర్ సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో శుక్రవారం అరెస్ట్ అయిన నటుడు అల్లు అర్జున్ ఒక రాతంత్రా జైలులోనే గడపాల్సి వచ్చింది. థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కారణంగా రేవతి అనే మహిళ మృతి చెందగా, ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె 8 ఏళ్ల కుమారుడి పరిస్థితి విషమంగా ఉంది.

### కాకినాడ జిల్లాలో దారుణం...

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో దారుణం జరిగింది. ఓ ఇంటి నిర్మాణం విషయంలో చెలరేగిన వివాదం ముగ్గురు అన్నదమ్ముల ప్రాణాలను బలి తీసుకుంది. కాల్దారి ప్రకాశం, చంద్రరావు, ఏసుబాబు అనే అన్నదమ్ములు ప్రత్యర్థి వర్గం చేతిలో హత్యకు గురయ్యారు. మరో ఇద్దరు వ్యక్తులు గాయపడగా, వారిని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వన్ నేషన్, వన్ ఎలక్షన్

# బిల్లులపై సందిగ్ధత...

### లోక్‌సభ బిజినెస్ అజెండాలో కనిపించని బిల్లులు

- లిస్టు నుంచి తొలగింపు!
- ప్రస్తుత సమావేశాలకు మరో నాలుగు రోజులే సమయం
- మోదీ సర్కారు ఊహించని నిర్ణయం
- కేంద్ర ప్రభుత్వం అనూహ్యంగా వెనక్కి తగ్గింది
- డిసెంబర్ 20తో ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగియనున్నాయి



**న్యఢీల్లీ,డిసెంబర్15.(నిజం చెపుతాం) ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. లోక్‌సభలో సోమవారం (డిసెంబర్ 16) ఈ బిల్లులను ప్రవేశపెట్టబోతున్నట్టు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం అనూహ్యంగా వెనక్కి తగ్గింది.లోక్‌సభ సోమవారం బిజినెస్ అజెండా నుంచి వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లులను తొలగించింది. ఈ మేరకు అప్‌డేట్ చేసిన లిస్టులో ఈ బిల్లులు కనిపించడం లేదు. దీంతో ఈ బిల్లులు చట్టసభల ముందుకు రావడంపై సందిగ్ధత నెలకొంది.**

కాగా, ఈ బిల్లులను కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ సోమవారం సభలో ప్రవేశపెడతారని ప్రభుత్వం ఇటీవలే ప్రకటించింది. ఆ మేరకు లిస్టులో కూడా చేర్చింది. అవగాహన కోసం ఎంపీలకు బిల్లుల కాపీలను సైతం పంపిణీ చేసింది. అంతలోనే ఈ పరిణామం చేసుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఈ బిల్లులను తిరిగి ఎప్పుడు సభలో ప్రవేశపెడతారనే విషయంపై కూడా ఎలాంటి సమాచారం లేదు. డిసెంబర్ 20తో ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగియనున్నాయి. సోమవారాన్ని మినహాయిస్తే మరో నాలుగు రోజులే మిగిలి ఉంటాయి. మరి ఈ సెషన్‌లోనే సభ ముందుకు బిల్లులను తీసుకొస్తారా... లేదా? అనేది తెలియాల్సి ఉంది.



## రెండు పీరియడ్లు మ్యాథ్స్ క్లాసే విన్నట్లు ఉంది

### • ప్రియాంకా గాంధీ

న్యూఢీల్లీ.డిసెంబర్15,(నిజం చెపుతాం) లోక్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం స్కూలులో లెక్కల పీరియడ్ లాగా బోర్ కొట్టిందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ సెటైర్ వేశారు. మ్యాథ్స్ సర్ వరుసగా రెండు పీరియడ్లు తీసుకుంటే పిల్లలు ఎలా ఫీలవుతారో తాను కూడా అలాగే ఫీలయ్యానని చెప్పారు. తనకు మాత్రమే కాదు బీజేపీ సీనియర్లకూ అలాగే అనిపించినట్లు ఉందనేందుకు మోదీ ప్రసంగించే సమయంలో వారి హావభావాలే నిదర్శనమని అన్నారు. ఓవైపు మోదీ ప్రసంగిస్తుండగా అమిత్ షా తలపట్టుకున్నాడని, నడ్డా చేతులు నలుపుకుంటూ కూర్చున్నాడని, పీయూష్ గోయెల్ నిద్ర పోయారని ఆరోపించారు.సభలో తొలిసారి ప్రధాని ప్రసంగం వింటుండడంతో ఆయన ఏదైనా కొత్త విషయం చెబుతారని తాను ఆసక్తిగా ఎదురుచూసినట్లు ప్రియాంకా గాంధీ చెప్పారు. అయితే, దాదాపు రెండు గంటల పాటు సాగిన సుదీర్ఘ ప్రసంగంలో మోదీ ఒక్క కొత్త విషయం కానీ, ఒక్క మంచి విషయం కానీ చెప్పలేదని విమర్శించారు. కాగా, ప్రధాని మోదీ ప్రసంగంపై కాంగ్రెస్ నేతలు జైరామ్ రమేశ్, కేసీ వేణుగోపాల్ కూడా విమర్శలు గుప్పించారు. మోదీ తన స్పీచ్ లో వాట్సాప్ యూనివర్సిటీ సిగ్గుపడే రీతిలో పలు అబద్ధాలు చెప్పారని ఆరోపించారు.



## భూమిలేని పేదలకు.. ప్రతి కుటుంబానికి రూ.12 వేలు ఇస్తాం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్,డిసెంబర్15.(నిజం చెపుతాం) బోనస్ ఇవ్వడం లేదని బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తున్నారని, పండిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొంటుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం లేకుండానే గతములో కట్టిన ప్రాజెక్టుల తోటే ధాన్యం రికార్డు స్థాయి లో పండుతుందన్నారు.

## భద్రాద్రి జిల్లా.. సరిహద్దులోకి పెద్దపులి

**భద్రాద్రి,డిసెంబర్15,(నిజం చెపుతాం) ములుగు జిల్లా తాడ్వాయి పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న పెద్దపులి.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశించింది. పినపాక ఇల్లందు కొత్తగూడెం అటవీ పరిసర ప్రాంతాల్లో పులి తిరుగుతున్నట్లుగా గుర్తించారు అటవీశాఖ అధికారులు. ఈ పులి అటు ములుగు జిల్లాలోకి, ఇటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి తిరుగుతున్న పరిస్థితి ఉందని తెలిపారు.**

## పాలన గాలికి వదిలేసి కక్షసాధింపు చర్యలకే

# అత్యధిక ప్రాధాన్యం

### రేవంత్ సర్కారుపై కేటీఆర్ విమర్శనాస్త్రాలు

- తెలంగాణ తిరోగమనంలో వెళుతోందని ఆవేదన
- వాహన అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు తగ్గాయని వెల్లడి
- ప్రజల ఆర్థిక పరిస్థితి బాగాలేకనే ఈ పరిస్థితి ఏర్పడిందని వివరణ
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,డిసెంబర్15.(నిజం చెపుతాం) రేవంత్ రెడ్డి సర్కారుపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. తెలంగాణ తిరోగమనం దిశగా పయనిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికి వదిలేసి కక్షసాధింపు చర్యలకే అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంటే ఫలితాలు ఇలా కాక ఇంకెలా ఉంటాయని విమర్శించారు. "తెలంగాణ పదేళ్ల పాటు కేసీఆర్ పాలనలో అద్భుతంగా పురోగమించింది. కానీ అనుభవరాహిత్యం, అసమర్థత, అవినీతి కలగలసిన రేవంత్ రెడ్డి పాలనలో అన్ని రంగాల్లో రాష్ట్రం తిరోగమనం చెందుతోంది. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి రవాణా శాఖ ఆదాయం ఒక ముఖ్యమైన సూచీ. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడి, వారి ఆర్థిక పరిస్థితి బాగుంటే బైకులు, కార్లు, ఇతర భారీ వాహనాల అమ్మకాలు, వాటి రిజిస్ట్రేషన్లు పెరిగి వృద్ధికి సంకేతాలుగా నిలుస్తాయి. కానీ తెలంగాణలో మాత్రం రిజిస్ట్రేషన్లు తగ్గిపోయాయి.



## మహారాష్ట్రలో కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం...

- ఇటీవలే ముగిసిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు
- అధికారం నిలబెట్టుకున్న మహాయుతి కూటమి
- 132 స్థానాలతో అతిపెద్ద పార్టీగా బీజేపీ
- ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్
- బీజేపీకి 19 మంత్రి పదవులు

- బీజేపీకి హోంశాఖ, రెవెన్యూ శాఖ

మహారాష్ట్ర,డిసెంబర్15,(నిజం చెపుతాం) మహారాష్ట్రలో ఇటీవలే అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. బీజేపీ-శివసేన-ఎన్సీపీలతో కూడిన మహాయుతి కూటమి ఘనవిజయం సాధించి అధికారం నిలబెట్టుకుంది. ఈసారి బీజేపీ (132) అత్యధిక స్థానాలు గెలుచుకున్న అతి పెద్ద పార్టీగా అవతరించింది. శివసేన (షిండే వర్గం) 57 స్థానాలు, ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) 41 స్థానాలల్లో గెలిచాయి. ఎక్కువ స్థానాల ఆధారంగా ఈసారి బీజేపీకి చెందిన దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి అయ్యారు. శివసేన అధినేత ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ డిప్యూటీ సీఎం పోస్టులు చేపట్టారు. వీరు ఇటీవలే ప్రమాణ స్వీకారం చేశారు. కాగా, నేడు మిగతా మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసింది. నాగపూర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. కీలక శాఖలను బీజేపీ తన వద్దే ఉంచుకుంది. బీజేపీకి హోంశాఖ, రెవెన్యూ శాఖలు లభించాయి. ఎన్సీపీకి ఆర్థికశాఖ, శివసేనకు రవాణా శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు దక్కాయి.మొత్తమ్మీద, గెలిచిన ఎమ్మెల్యేల దామాషా ప్రకారం బీజేపీకి 19 మంత్రి పదవులు దక్కగా... శివసేనకు 12, ఎన్సీపీకి 9 మంత్రి పదవులు కేటాయించారు.

## తన దాడిలో గాయపడిన టీవీ రిపోర్టర్‌ను

# పరామర్శించిన మోహన్ బాబు

- ఇటీవల మోహన్ బాబు కుటుంబంలో ఆస్తుల వివాదం
- మోహన్ బాబు నివాసంలోకి ప్రవేశించిన మీడియా రిపోర్టర్లు
- టీవీ9 రిపోర్టర్ రంజిత్ కుమార్ పై మోహన్ బాబు దాడి ఆసుపత్రిలో చేరిన రిపోర్టర్
- స్వయంగా కలిసి క్షమాపణ చెప్పిన మోహన్ బాబు



హైదరాబాద్,డిసెంబర్15.(నిజం చెపుతాం) ఇటీవల ప్రముఖ నటుడు మోహన్ బాబు కుటుంబంలో ఆస్తుల వివాదం చెలరేగడం తెలిసిందే. ఈ క్రమంలో తన నివాసంలోకి ప్రవేశించిన మీడియా రిపోర్టర్లపై మోహన్ బాబు ఉగ్రరూపం ప్రదర్శించారు. టీవీ9 చానల్ రిపోర్టర్ రంజిత్ కుమార్ చేతిలోంచి మైక్ ను లాక్కున్న మోహన్ బాబు... ఆ మైక్ తో సదరు రిపోర్టర్ పై దాడి చేశారు. గాయపడిన రిపోర్టర్ రంజిత్ కుమార్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో నేడు ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మోహన్ బాబు తన కుమారుడు మంచు విష్ణుతో కలిసి రంజిత్ కుమార్ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లారు. ఆ రిపోర్టర్ కు క్షమాపణలు తెలియజేశారు. చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత రిపోర్టర్ కుటుంబ సభ్యులతోనూ మోహన్ బాబు మాట్లాడారు. ఆ రోజు తన నివాసంలో జరిగిన ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు.




## బిగ్ బాస్ సీజన్-8 విన్నర్ నిఖిల్

### నిఖిల్ కు రూ.55 లక్షల చెక్ అందించిన రామ్ చరణ్

హైదరాబాద్,డిసెంబర్15.(నిజం చెపుతాం) టీవీ నటుడు నిఖిల్ తెలుగు బిగ్ బాస్ సీజన్-8 విజేతగా అవతరించాడు. ఈ సీజన్ లో వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చిన గౌతమ్ రన్నరప్ గా నిలిచాడు. విన్నర్ నిఖిల్ కు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా రూ.55 లక్షల చెక్ ప్రదానం చేశారు. బిగ్ బాస్ విన్నర్ ట్రోఫీ అందుకున్న నిఖిల్ ఆడియన్స్ కు, ఇతర కంటెస్టెంట్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయాన్ని తన తల్లికి అంకితం ఇస్తున్నట్టు వేదిక పైనుంచి ప్రకటించాడు. రామ్ చరణ్ మాట్లాడుతూ, బిగ్ బాస్ కంటెస్టెంట్ల మధ్య బాండింగ్ బాగుందని, అందరూ విన్నర్లేనని పేర్కొన్నారు. కాగా, నిఖిల్ స్వస్థలం కర్ణాటకలోని మైసూరు. తెలుగు సీరియళ్ల ద్వారా నిఖిల్ గుర్తింపు తెచ్చుకున్నాడు.

## ప్రఖ్యాత తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ ఇక లేరు

న్యూఢీల్లీ.డిసెంబర్15,(నిజం చెపుతాం) భారతదేశం గర్వించదగ్గ సంగీత కళాకారుడు, ప్రఖ్యాత తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ కన్నుమూశారు. ఆయన వయసు 73 సంవత్సరాలు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న జాకీర్ హుస్సేన్ అమెరికాలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో భారత శాస్త్రీయ సంగీత రంగంలో విషాదం అలముకుంది.



## పార్లమెంట్ ను తవ్వినా ఏదో ఒకటి దొరుకుతుంది..

న్యూఢీల్లీ.డిసెంబర్15,(నిజం చెపుతాం) దేశవ్యాప్తంగా మసీదులపై దాడులు జరుగుతున్నాయని, సర్వేల పేరుతో తవ్వకాలు జరుపుతున్నారని మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ లోక్ సభలో ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డ్ ఆస్తులను లాగేసుకోవడానికి ప్రయత్నిస్తోందంటూ కేంద్ర ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు.



# యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



మిర్యాలగూడ డిసెంబర్ 15 (నిజం న్యూస్) మిర్యాలగూడ పట్టణంలో డివిజన్ యాదవ సంఘం క్యాలెండర్-2025 ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం క్యాలెండర్ నిర్వాహకులు, ప్రధాన కార్యదర్శి చేగొండి మురళి యాదవ్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి యాదవ పెద్దలు, గౌరవాధ్యక్షులు చింతల చెరువు లింగయ్య, అధ్యక్షులు ఎర్రయ్య యాదవ్, గౌరవ సలహాదారు మరియు టీజీఎస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుండె బోయిన నాగేశ్వరరావు యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా యువజన యాదవ సంఘం ప్రతినిధులు అంజి యాదవ్, ఉరిబండి శ్రీనివాస్ యాదవ్, సైదులు యాదవ్, ఉగ్గిడి జానయ్య యాదవ్, శ్రీకాంత్ యాదవ్, చేగొండి అచ్చయ్య యాదవ్, చిలకల మురళీ యాదవ్, చందు యాదవ్, ముదుసు నాగరాజు యాదవ్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.విశిష్ట అతిథులుగా డాక్టర్ పుట్టిబొయిన ప్రవీణ్ యాదవ్, దారం శ్రీనివాస్ యాదవ్ పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు.క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, యాదవ సంఘం ఆత్మాభిమానానికి, ఐక్యతకు ఈ క్యాలెండర్ ప్రతీకగా నిలుస్తుందని కొనియాడారు.

# డిప్యూటీ సీఎంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ని నియమించాలి

## -కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కి బీసీ నేత లింగంగౌడ్ విజ్ఞప్తి



మిర్యాలగూడ డిసెంబర్ 15 (నిజం న్యూస్)కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అగ్రకులాలకు ముఖ్యమంత్రి పదవి దళితులకు డిప్యూటీ సీఎం పదవి కట్టబెట్టారని జనాభాలో 55% పైగా ఉన్న బీసీలకు కూడా డిప్యూటీ సీఎం గా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు.అధికారంలో ఉన్న లేకపోయినా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బీసీ బిడ్డ ఎమ్మెల్సీ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ గారికి డిప్యూటీ సీఎంగా నియమించాలి విద్యార్థి దశ నుండి విద్యార్థి యువజన నిరుద్యోగ సమస్యలపై పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగమైన ఎన్ ఎస్ య ఐ జిల్లా అధ్యక్షుడు నుంచి రాష్ట్ర అధ్యక్షునిగా స్వయంకృషితో అంచలంచెలుగా ఎదుగుతూ పార్టీ పటిష్టత కోసం గత 40 సంవత్సరాలుగా పనిచేస్తూ అపార అనుభవం ఎలాంటి మచ్చలేని వ్యక్తి మహేష్ గౌడ్ గారికి అధ్యక్ష పదవి ఇస్తే 55% ఉన్నటువంటి బీసీలకు న్యాయం చేసినట్టవుతుందన్నారు.జనాభా దామాషా ప్రకారం పదవులు కేటాయిస్తామని చెపుతున్న కాంగ్రెస్ అధిష్టానం అది నిరూపించుకోవాలి.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా అన్నప్రసాద వితరణ - బిఎల్ఆర్ ఆధ్వర్యంలో





మిర్యాలగూడ డిసెంబర్ 15 (నిజం న్యూస్)మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు 26వ రోజు నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాములకు అన్నప్రసాద వితరణ చేసి, స్వామి సేవలో పాల్గొన్నారు.అనంతరం స్వాములలో మాట్లాడి కార్యక్రమ సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా %దీూ=% మాట్లాడుతూ, “ఈ మహా అన్నప్రసాద కార్యక్రమం కోసం స్వతహాగా ముందుకు వచ్చి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను,” అని పేర్కొన్నారు.రేపు ఉదయం 6:00 గంటలకు అయ్యప్ప స్వామి వారి కలషం ఊరేగింపుగా గుడిపాటి నవీన్ గారి ఇంటికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని %దీూ=% తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమానికి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు, అయ్యప్ప స్వాములు, భక్తులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ హాజరుకావాల్సిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నాగపల్లి లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం లో గిరిప్రదక్షణ

వెల్గటూర్ డిసెంబర్ 15(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట శ్రీ నాగపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా గిరిప్రదక్షిణ కార్యక్రమం మరియు స్వామి వారి అభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పౌర్ణమి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనటం జరిగినది. తదుపరి అన్నదానకార్యక్రమంలో అన్నదాతలుగా చెక్క బండి దామోదర్ రెడ్డి - వనజ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నైనాలా అజయ్ గౌరవ అధ్యక్షులు పూదరి రమేష్, కుమ్మరి వెంకటేష్, కోశాధికారి తరాల్ల శివకుమార్ ఉపాధ్యక్షుడు పాదం వెంకటేష్, గౌరు తిరుపతి, పాదం సాయి, కుమ్మరి రాయమల్లు మరియు చుట్టుపక్కల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనటం జరిగింది ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేసిన కుటుంబానికి కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది

# పుట్టపాక నుండి కొంపల్లి చెరువు వరకు కాల్వ మరవతులు మంజూరు చేస్తా-వెదురే బ్రదర్స్



మునుగోడు నవంబర్ 15 (నిజం న్యూస్): మునుగోడు మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన పెద్ద చెరువు నీళ్లు రావడానికి వచ్చే కాలువ పుట్టపాక నుండి కాల్వ వెంట నాలుగు కిలోమీటర్లు నడుస్తూ కొంపెల్లి చెరువు వరకు పరిశీలించడం జరిగింది కానీ గత కొన్ని సంవత్సరాలుగా కాలువ పూడిపోవడంతో చెరువులోకి నీళ్లు రావడం లేదుఇది గమనించిన వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ పెద్దలు మేఘ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ విజేందర్ రెడ్డి గార్ల.. ఆధ్వర్యంలో పుట్టపాక నుండి కొంపెల్లి వరకు చెరువు కాలువ ను పరిశీలించడం జరిగిందిత్వరలోనే కాలువ ద్వారా చెరువు లోకి నీళ్లు రావడానికి కాలువ నిర్మాణానికి అయ్యే ఖర్చు త్వరలోనే మంజూరు చేయించి ఈ ఎండాకాలంలోపే పూర్తి చేపిస్తామని వారు కొంపెల్లి గ్రామ రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిమాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, బోయపర్తి లింగయ్య, మాజీ ఎంపీటీసీ పార్వతి లింగయ్య, జీడిమెట్ల మల్లయ్య (భీముడు)అన్ని పార్టీలకు చెందిన రైతులు యువకులు పాల్గొనడం జరిగిందిలివెదురే బ్రదర్స్ ని ఈ సందర్భంగా కొంపల్లి గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేసి మా గ్రామంలో మీరు పుట్టడం ఒక అదృష్టమని పేర్కొనడం జరిగింది...

# క్యాటరింగ్ ఏజెన్సీలకు చార్జీలను పెంచాలని కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన బొడ్డు నాగరాజు గౌడ్



మునుగోడు నవంబర్ 15 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని బిసి బాలికల గురుకుల పాఠశాలకు వచ్చిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారిని కలిసిన క్యాటరింగ్ అసోసియేషన్ జిల్లా నాయకులు బొడ్డు నాగరాజు గౌడ్ క్యాటరింగ్ ఏజెన్సీ సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు. పెరిగిన మెస్ ఛార్జీలకు అనుగుణంగా క్యాటరింగ్ ఏజెన్సీ వారికి అదనపు భారం పడుతుందని ఐటెం పెరగడం వల్ల గ్యాస్ లు ఎక్కువగా పడుతున్నాయి అని వంట వారికి సమయం ఎక్కువగా పడుతున్నది కావున దీన్ని దృష్టిలో పెట్టుకొని క్యాటరింగ్ ఏజెన్సీ కూడా చార్జీలు పెంచాలని కోరుతున్నాము దీనిని వెంటనే కలెక్టర్ స్పందించి ఆర్సిఓ గారిని వివరణ తెలపాలని కోరారు...

# తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర మూడో మహాసభలు పోస్టర్ ను ఆవిష్కరణ

## - యాదాద్రి భువనగిరి జిల్లా రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 15(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్.ఎం.బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర మూడో మహాసభలు పోస్టర్ ను యాదాద్రి భువనగిరి జిల్లా రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆదివారం రోజున 10 గంటలకు ఎన్.ఎం.ఆర్ గార్డెన్ సూర్యాపేట రోడ్ కలెక్టర్ కార్యాలయం పక్కన జనగాంలో జరుగనున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మరియు నేషనల్ దోబీ రిజర్వేషన్ సంఘం నిర్వహించినటువంటి మహాసభకు మేధావులు,విద్యావేత్తలు,మహిళలు,యువకులు,కార్మికులు,కర్షకులు నా రజక బంధువులు అందరూ హాజరై జనగాంలో జరుగుతున్నటువంటి రాష్ట్ర మూడవ మహాసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో



యాదాద్రి భువనగిరి జిల్లా రజక సంఘం సీనియర్ నాయకులు మరికుకుల శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శివకుమార్,ఎలిమినేటి వెంకటేష్,నీలం శ్రీనివాస్, కోశాధికారి మర్రిపల్లి శ్రీనివాస్,జిల్లా నాయకులు వడ్లకొండ శ్రీశైలం,పాండురాజు భాస్కర్,నీలం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వసంతాల ఉత్సవాలు జయప్రదం చేయండి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 15(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆదివారం రోజు సిపిఐ కార్యాలయంలో భువనగిరి నియోజకవర్గ సమితి సమావేశం గోడల నాగభూషణ్ అధ్యక్షతన జరిగినది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ...భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి 2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరంలోకి అడుగుపెడుతున్నదని తెలిపారు. దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందిందని స్వాతంత్ర్యం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడే అనేక మందిప్రాణ త్యాగాలు చేసిన వీర చరిత్ర గలది భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం కొరకు ఫ్యూడల్ సంస్థానాల విముక్తి కొరకు తాడిత పీడత జనావళి కొరకు వేలాది మంది ప్రాణాలను కోల్పోయిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని చెప్పారు. మహోజ్వల చరిత్ర కలిగిన భారత్ ను కాపాడుకోవడంలో అహర్నిశలు కృషి చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీకి సంపూర్ణ మద్దతు



ఇవ్వవలసిందిగా కోరినారు. సిపిఐ 100 వసంతాల ఉత్సవాలు ప్రారంభ సందర్భంగా నల్లగొండ పట్టణంలో జరిగే బహిరంగ సభకు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వేషాల అశోక్,బోడ సుదర్శన్,మండల కార్యదర్శిలు మరిపెల్లి రాములు,పోలేపాక యాదయ్య,గోడల నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు అండగా నిలిచిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

## - బీర్ల ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం

రాజాపేట, డిసెంబర్15(నిజంచెపుతాం)తల్లిదండ్రులు కోల్పోయి అనాధలుగా మారిన అనాథలుగా మారిన పిల్లలకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేయూతనందించారు. రాజపేట మండలం రేణికుంట గ్రామంలో ఇటీవల మరణించిన బర్ల బాల నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించారు రోడ్డు ప్రమాదంలో బాల నరసయ్య గాయపడి మృతి చెందాడు 15 నెలల క్రితం బాల నరసయ్య భార్య రేణుక మృతి చెందింది. తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులు కూతురు నికిషా,కొడుకు సాత్విక్ఉన్నారు. తల్లిదండ్రులు ఇద్దరు మరణించడంతో అనాధలు అయ్యారు. వారి నానమ్మ గురువమ్మ ఉన్నప్పటికీ ఆమె వయోభారంతో ఇబ్బందిపడుతుంది ఆమెకు 78 సంవత్సరాలు ఇప్పుడు ఆ ఇద్దరి పిల్లల్ని చూసుకునే పరిస్థితిలో లేదు ఆ ఇద్దరు పిల్లలు ఆమెను చూసుకునే దుస్థితి, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే స్పందించి తక్షణసాయంగా బీర్ల ఫౌండేషన్ ద్వారా



రూ.10000 వేలు అందజేసి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే పిల్లలను ప్రభుత్వ హాస్టల్లో చదివించడానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఫోన్లో ఉన్నతాధికారులతో మాట్లాడి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్,రేణిగుంట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్,రంగ ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ కె హాస్పిటల్ ఆధ్వర్యంలో కుర్రారం లో ఉచిత మెగా వైద్య శిబిరం



రాజాపేట,డిసెంబర్15(నిజంచెపుతాం) రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో శ్రీ ఆర్ కె హాస్పిటల్, చావా ఫౌండేషన్ఆధ్వర్యంలో 115వ ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ కె హాస్పిటల్ అధినేత డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ. పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు షుగర్ బిపి,న్యూరోపతి,బిఎండి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను డాక్టర్ సలహా మేరకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వయంగా ముందుకు వచ్చి తమ గ్రామం కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ రాజ్ కుమార్ ని గ్రామస్తులు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పాండవుల లక్ష్మణ్ గౌడ్, బూర్గు రమేష్ గౌడ్, బాల్ద చంద్రయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి, బూరుగు శ్రీనివాస్ గౌడ్ మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహాపడిపూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



రాజపేట, డిసెంబర్15(నిజంచెపుతాం) రాజపేట మండలం చల్లూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఐలయ్య మాట్లాడుతూ.. స్వామివారి పడిపూజ లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్పస్వామి కృపా,చల్లని చూపు ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. సొంత నిధులతో అయ్యప్ప స్వామి షెడ్డు నిర్మిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి బిక్షపతి గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్, బొంత సుధాకర్,కల్లెం పాండు గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అయ్యప్ప స్వాములు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ



## - జగద్గురువులు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్యులు చూపిన బాటలో నడవాలి

చౌటుప్పల్ డిసెంబర్ 15(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణను సూరపల్లి రవి-లక్ష్మి, సాన్వి,ఆర్యనాధ్మరియు సామ యాదిరెడ్డి-వైష్ణవి కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడతు హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి పుట్టిన నేలపై శ్రీశ్రీశ్రీ జగద్గురువులు అది శంకరాచార్యులు జన్మించారు.ఆది శంకరాచార్యులు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్రలు చేసి ప్రజలందరినీ ఒక తాటిపైకి తెచ్చి, ప్రజలందరూ ఒకటే ప్రజల మధ్యలో ఉన్న వ్యత్యాసాలను రూపుమాపటానికి ప్రయత్నం చేసినారన్నారు.ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి,గురుస్వాములు తుర్పటి శంకర్ చింతల సాయిలు,సుక్క సుదర్శన్,బోరం రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ఆవిర్భవించిన రుద్రసేన యూత్ అసోసియేషన్

## - అధ్యక్షు,కార్యదర్శులు గా అంతటి లింగస్వామి గౌడ్,జిట్ట కృష్ణ యాదవ్



చౌటుప్పల్ డిసెంబర్ 15(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల మరియు మున్సిపల్ పరిధి తంగడపల్లి గ్రామంలో “రుద్రసేన యూత్ అసోసియేషన్”రి.నెం (629/2024)ను నూతనంగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తంగడపల్లి గ్రామంలో గల ప్రాచీన శివాలయంలో యూత్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక 6వ వార్డు కౌన్సిలర్ ఆలే నాగరాజు ప్రత్యేక అతిథిగా పాల్గొని,యూత్ లోగోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ నాగరాజు మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడుస్తూ,సేవా కార్యక్రమాలలో పాల్గొని గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.యూత్ అధ్యక్షులుగా ఎన్నికైన అంతటి లింగస్వామి గౌడ్ మాట్లాడుతూ మా యూత్ ఆధ్వర్యంలో రాబోవు కాలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల యువజన నాయకులు చికూరి వెంకటేశం హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి జిట్ట కృష్ణ యాదవ్,జిట్ట జనార్ధన్,దేశగోని శ్రీనివాస్,గోద లింగస్వామి మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రూప్-2 అభ్యర్థులకు హెల్ప్ లైన్ సెంటర్




మిర్యాలగూడ డిసెంబర్ 15 (నిజం న్యూస్)ఈనెల 15,16 న గ్రూప్ -2 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల అనుమానాలు నివృత్తి చేసి,పరీక్ష కేంద్రాల అడ్రస్ లను తెలుపుటకై మిర్యాలగూడ పట్టణంలోని బస్టాండ్ లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో హెల్ప్ లైన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రవినాయక్ తెలిపారు.ఈ హెల్ప్ లైన్ సెంటర్ వలన అభ్యర్థుల అనుమానాలు నివృత్తి చేయడంతో పాటు మిర్యాలగూడ పట్టణంలోని 28 సెంటర్ల యొక్క అడ్రస్ లను తెలుపడం జరుగుతుందన్నారు.ఈ హెల్ప్ డెస్క్ ను అనేక మంది అభ్యర్థులు వినియోగించుకున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు అనేక హామీలు ఇచ్చి విస్మరించిందన్నారు.అధికారంలోకి వచ్చిన ఏడాది లోపు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి అరకొర ఉద్యోగాల నోటిఫికేషన్ లతో సరిపెట్టుకోవడం తగదన్నారు.గత అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన జాబ్ క్యాలెండర్ లో ఖాళీ పోస్టుల సంఖ్య తెలపకపోవడం వల్ల ఖాళీ పోస్టుల భర్తీ ఏ విధంగా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.వెంటనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ హెల్ప్ లైన్ సెంటర్ కు మద్దతు తెలిపి పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ, ఐద్వా నాయకురాలు పాదూరు గోవర్దన,అరుణ లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పతాని శ్రీను,పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు యం.డి వదూద్, పల్లా భిక్షం మరియు జిల్లా నాయకులు రామలింగయ్య,పట్టణ నాయకులు జీలకర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల క్రమద్ధీకరణ జరిగే వరకు నిరసన కొనసాగిస్తాం



**- న్యాయం జరిగే వరకు పూర్తి అండగా నిలుస్తామం. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 15 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమ్మెకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తరఫున పూర్తి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మాట్లాడడం జరిగింది అదేవిధంగా విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వారు దాదాపు 18 సంవత్సరాల నుండి రాష్ట్రవ్యాప్తంగా 19600 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారని, వారు మా దృష్టికి తీసుకోవడం జరిగింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా వారి యొక్క న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో సచివాలయం కి పిలిచి ఈ డిమాండ్ నిర్వహిస్తామని వారు హామీ ఇచ్చారు. అయినప్పటికీ ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు హామీ నెరవేరలేదని అన్నారు కావున తక్షణమే వారికి ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్స్... సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి. అప్పటివరకు తక్షణమే ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్ ఇవ్వాలి. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు మరియు ఆరోగ్య భీమా 20 లక్షల సౌకర్యం కల్పించాలి. ఎస్ఎస్ఏ ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి మరియు చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి. ప్రభుత్వం మరియు విద్యాశాఖ నియామకాలలో వెయిటేజీని కల్పించాలి. ఈ డిమాండ్స్ ని పరిష్కరించలేని యెడల పెద్ద ఎత్తున వారితో కలిసి నిరసనలు ర్యాలీలు చేపడతామని ఎస్ఎఫ్ఐగా జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, కమిటీ పక్షాన వారికి సంపూర్ణ మద్దతు తెలుపడం జరిగింది.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

**- బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ క్యాత%శీ% మహేందర్**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 15: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ ఆదేశాల మేరకు, భూపాలపల్లి జిల్లా కన్వీనర్ క్యాతం మహేందర్ ఏర్పాటు చేసిన ప్రైవేటు వేదికలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆది నాయకత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా ప్రకటన చేయడం జరిగింది. కులగణన చేసినప్పటికీ రిజర్వేషన్స్ ప్రకటించకుండా ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ విషయంలో బీసీలకు అన్యాయం జరుగుతే రానున్న రోజుల్లో బీసీల ఆగ్రహానికి గురి కావడం తప్పనిసరి అవుతుంది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పెంచిన తర్వాతనే ఎన్నికల నిర్వహించాలని లేనిచో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని లేదంటే అన్ని కుల సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలతో కలిపి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడానికి బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ ముందుంటుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్యామల హరీష్, చిలుక సమ్మయ్య ,బండి రాజు, గువ్వల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్






రామగుండం డిసెంబర్ 15. (నిజం చెపుతాం). కమీషనరేట్ 66 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్-%××% పరీక్ష. పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్163 బి ఎన్ ఎస్ ఎస్, (144సెక్షన్)అమలు.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు: పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఈరోజు,రేపు టీ జీ పీ ఎస్ సి,ఆధ్వర్యంలో.. జరుగుతున్న గ్రూప్ -%××% పరీక్షల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి పెద్దపల్లి జోన్ పరిధిలోనీ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల,మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల పట్టణం లోని ఆర్ బి హెచ్ వి స్కూల్,ఎస్ ఆర్ అర్ జూనియర్ కళాశాల, వేంపల్లి,తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి,పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు,సలహాలు చేశారు.రామగుండం కమీషనరేట్ పరిధిలో 66 పరీక్ష కేంద్రాల వద్ద మరియు 15 రూట్స్ లలో 411 మంది సిబ్బంది, అధికారులతో ప్రతి పరీక్షా కేంద్రం వద్ద,రూట్స్ లలో,పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం మరియు అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపు కు అర్మడ్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్,గ్రూప్ %××% ఎగ్జామ్ పోలీస్ నోడల్ అధికారి అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్,ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ -2 రవీందర్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, లక్షెట్టిపేట్ సీఐ నరేందర్,మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్,మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,హాజీపూర్ ఎస్ ఐ సురేష్,తదితరులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కమీషనరేట్ పరిధిలో జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం (9642) కేసులు పరిష్కరించబడినాయి

రామగుండం డిసెంబర్ 15. (నిజం చెపుతాం)82 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులకు రూ.8,58,716 తిరిగి అందజేతతేది :14-12-2024 రోజున జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి,మంచిర్యాల జోన్ పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్,కోర్టు విచారణలో ఉన్న ( కాంఫౌండబుల్) ఐపిసి కేసులు (784) డ్రంక్ అండ్ డ్రైవ్,ఎం.వి యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు (3045). (డిజాస్టర్ మేనేజ్మెంట్ ఆక్టివ్ కేసెస్)%-%428ఇ-పెట్టి కేసులు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన మరియు తదితర పెట్టి కేసులు (5385). మొత్తం కేసులు (9642) పరిష్కరించబడినాయి అని రామగుండము పోలీస్ కమీషనర్ పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారులు,కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని,లోక్ అదాలత్ ద్వారా.. సత్వర న్యాయం జరుగుతుందని, మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని, అవగాహన కల్పించినందున టార్గెట్ కు మించి కేసులు పరిష్కరించబడినాయి తెలిపారు.కేసుల పరిష్కారానికి కృషి రాష్ట్రంలో మంచి స్థానంలో నిలిచినందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులను సిబ్బందిని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి అభినందించారు.త్వరలో కోర్టు సిబ్బందికి,ప్రతిరోజు మానిటర్ చేసిన అధికారులకు,త్వరలో రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు.కమిషనరేట్ లో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ..లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన రెండు జోన్ ల ప్రధాన న్యాయమూర్తి లకు,జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రతిరోజు శాంతి భద్రతల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ,లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషిచేసిన అధికారులు,సిబ్బంది తదితరులను సీపీ ప్రత్యేకంగా అభినందించారు.



# "ఉర్దూ మీడియం లో ప్రత్యేక డిఎస్సి"నిర్వహించి,"ఉర్దూటీచర్ల" పోస్టును భర్తీ చేయాలి...

**- అహ్మద్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముస్లిం సంఘాల జేఏసీ.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15, (నిజం న్యూస్)దాదాపు బడ్జెట్ సమావేశాలు జరిగి ఆరు నెలలు అవుతున్నాయి.ఆ బడ్జెట్లో మైనార్టీల సంక్షేమం కొరకు 3003 కోట్ల రూపాయల నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. కానీ, ఈనాటి వరకు మైనార్టీలకు ఆ బడ్జెట్ నుండి ఒక రూపాయి కూడాఖర్చు చేయలేదు. దాదాపు ఆరు నెలల తర్వాత ఇప్పుడు ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తూ, "పదివేల మంది ముస్లిం మహిళల"కు "కుట్టు మిషన్లు" పంపిణీ చేయడానికి ఒక ప్రకటన ఇచ్చింది. ఇలాంటి పథకాలు ప్రకటించే ముందు ప్రభుత్వం ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఇంకా ముస్లింలను కేవలం కుట్టు మిషన్లకే పరిమితం చేస్తూ, ముస్లింల స్థాయి ఇంతే అంటూ ప్రభుత్వం భావిస్తోందా? అని అహ్మద్ ఖాన్ అన్నారు.ఒకవైపు "ఉర్దూమీడియం పాఠశాలల్లో టీచర్ల కొరత "వల్ల పేద ముస్లిం అమ్మాయిలకు విద్యకు దూరం చేస్తూ,666 ఉర్దూ టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా ఉర్దూ మీడియం లో డీఎస్సీ పరీక్ష రాసిన యువతీ యువకులకు ఉద్యోగాలకు దూరం చేస్తూ, మైనార్టీలకు ఈ ప్రభుత్వం ఏ విధంగా చేయూతని అందిస్తుంది?మైనార్టీ మేనిఫెస్టోలో "ఉర్దూ మీడియానికి ప్రత్యేక డీఎస్సీ నిర్వహిస్తా"నని ప్రకటించిన ప్రభుత్వం ఎందుకు నిర్వహించలేదు? అహ్మద్ ఖాన్ ప్రశ్నించారు. మిగిలిపోయిన666ఉర్దూ టీచర్లను భర్తీకై"ముస్లిం అమ్మాయిలు" గాంధీభవన్ ఎదుట ధర్నా కూడాచేయాల్సిన దుస్థితి కలిగింది. అయినా ప్రభుత్వంలో చలనం లేదు. అలాగే ఇమామ్, మౌజన్లకు ఆగస్టు నుండి ఇంతవరకు వాళ్ళ అకౌంట్లో డబ్బులు వేయలేదు. పేదవారైన వారికినాలుగు నెలల పాటు జీతాలు ఇవ్వకుంటే వాళ్ళ జీవనం ఎలా సాగుతోంది? అదే "మైనారిటీ మేనిఫెస్టోలో" ఐదు వేల రూపాయల నుండి నుండి పదివేల రూపాయల వరకు ఇమామ్ మోజన్ల జీతాలు" పెంచుతామన్న ప్రభుత్వ హామీ ఏడాది కావస్తున్నా ఎందుకు విస్మరించింది? అంటూ అహ్మద్ ఖాన్ విమర్శించారు. ఉర్దూ లైబ్రరీలలోని ఉద్యోగులకు ఐదు ఆరు నెలలుగా జీతాలు లేవు."ఉర్దూ లైబ్రరీలలో పత్రికలు కొనడానికి బడ్జెట్ ఇవ్వడం లేదు. సరైన సదుపాయాలు లేవు. ఉద్యోగులకు 5- 6నెలలుగా జీతాలు చెల్లించకుంటే వాళ్ళ కుటుంబాలు ఎలా గడుస్తాయి? ఉర్దూ లైబ్రరీ ఉద్యోగులను ఇంతవరకుపర్మనెంట్ చేయలేదు. "3003 కోట్లు మైనార్టీల సంక్షేమానికి" కేటాయించిన ప్రభుత్వం "ఐదు నుంచి పది కోట్ల రూపాయలతో కుట్టు మిషన్లు పంపిణీ" చేస్తే, ముస్లింల జీవితాలు మారిపోతాయా? మహమ్మద్ ఖాన్ ప్రశ్నించారు.మైనార్టీ సంక్షేమానికి కేటాయించిన3003 కోట్ల నిధుల నుండి మైనార్టీనిరుద్యోగులకు స్వయం ఉపాధికై రుణాలు ఇవ్వలేదు. ఇమామ్ మౌజన్లకు సమయానికి జీతాలు అందట్లేదు. ఇంకా చాలా రకాల హామీలు అలాగే ఉండిపోయాయి. ముస్లిం నమ్మకంతో గెలిపించిన మైనార్టీ సమాజానికి ఏం భరోసా ఇవ్వాలనుకుంటున్నారో ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీలో ఉన్న ముస్లిం నాయకులు తమ,తమ ఎమ్మెల్యే, ఎంపీలను ముస్లింల సమస్యల పరిష్కారానికై కృషి చేయుటకై అడగాల్సినఅవసరం ఉంది.ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ముస్లింలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉంది. అని అహ్మద్ ఖాన్ అన్నారు. లైబ్రరీ ఉద్యోగులకు పర్మినెంట్ చేయాలి.ఇమాం, మౌజన్లకు ప్రతి నెల"పదివేల రూపాయలు"ఇవ్వాలి. మీరు హామీ ఇచ్చిన విధంగా ఉర్దూమీడియంకు ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి, మిగిలిపోయిన ఉర్దూటీచర్ పోస్టులను భర్తీ చేయాలి. అని అహ్మద్ ఖాన్ డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు లక్ష నుండి ఐదు లక్షల వరకు స్వయం ఉపాధి కై రుణాలు అందించాలి. ప్రభుత్వం ముస్లింలను తగిన విధంగాఆదుకోవాలని, ముఖ్యమంత్రి కి అహ్మద్ ఖాన్ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముస్లిం సంఘాల జేఏసీ తరఫున విజ్ఞప్తి చేశారు .

# నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు...

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16,( నిజం న్యూస్)తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2, పరీక్షల నేపథ్యంలో తేది.16.12.2024 సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాలోని అధికారులు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2, పరీక్షల విధుల లో ఉన్నందున ఎవరుఅందుబాటులోఉండరు,కావున ప్రజలు దీనిని గమనించి ఈ సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన ఒక ప్రకటన లో తెలిపారు.

# దత్తాత్రేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపనకు హాజరైన స్థానిక ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 15: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేశాలపల్లి(భాస్కరగడ్డ)లోని శ్రీ శనీశ్వరాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఘనంగా శ్రీ దత్తాత్రేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. కాగా, ఈ వేడుకలో కాంగ్రెస్ నేతలతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు, పూజారులు ఎమ్మెల్యే కు ఆశీర్వచనం చేసి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# నూతన అంబులెన్స్ నీ ప్రారంభించిన ఆరోగ్య శాఖ మంత్రి




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 15: భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మరియు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మరియు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, భూపాలపల్లి జిల్లాలోని మొగులపల్లి మండలానికి ప్రభుత్వం నుండి మంజూరు అయినటువంటి 108 అంబులెన్స్ నీ, భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రి నందు జెండా ఊపి 108 అంబులెన్స్ ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ మరియు 108 ప్రోగ్రాం మేనేజర్ శివ కుమార్, 108 భూపాలపల్లి డిస్ట్రిక్ట్ మేనేజర్ మెరుగు నరేష్ మరియు 108 సిబ్బంది పాల్గొన్నారు.

# 2వ విడత గొర్ల పంపిణీ కై నగదు బదిలీ 2 లక్షల రూపాయలు అమలు చేయాలి...

**- జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య.**

**- గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 19 చలో హైదరాబాద్ కరపత్రాల ఆవిష్కరణ.**

తొర్రూరు డిసెంబర్ 15 (నిజం చెప్పుతాం)ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ విడత గొర్ల పంపిణీ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని.. గత ప్రభుత్వ హయాంలో మొదటి విడత పంపిణీలో జరిగిన అవకతవకలకు అవినీతికి తావు లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేసే విధంగా హామీని అమలు చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలో జీఎంపీఎస్ తొర్రూరు మండల అధ్యక్షుడు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రెండో విడత గొర్రెల పంపిణీ పథకం అమలుకై ధర్నా కరపత్రాల ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొమ్మనబోయిన యాకయ్య మాట్లాడుతూ డిసెంబర్16 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలలో గొర్ల పెంపకం దారుల సమస్యలు పరిష్కారానికి అసెంబ్లీలో గొర్ల పంపిణీ కై ప్రత్యేక చర్య తీసుకొని నగదు బదిలీ ద్వారా అమలు చేయాలన్నారు. అవినీతి సాకుతో రెండో విడత గొర్రెల పంపిణీ చేయకుండా రెండేండ్ల తర్వాత కట్టిన డీడీలను తిరిగి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. అప్పులు తెచ్చి డీడీలు కట్టిన గొల్ల కురుమలు ఎంతో నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ ప్రమాదాలలో ప్రతిరోజు వందలాది గొర్రెలు మృత్యువాత పడుతున్నాయని చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం అందడం లేదని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గొర్రెలు మేకలు అన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వమే నట్టల మందు మరియు తదితర మందులను సరఫరా చేయాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ రెండో విడత పంపిణీ చేస్తానన్న హామీ లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లలోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని... నగదు బదిలీ చేస్తేనే అవినీతికి తావు లేకుండా ఉంటుందని అన్నారు. రెండో విడత పంపిణీ చేస్తానన్న హామీని తక్షణమే ప్రభుత్వం నగదు బదిలీ హామీని అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని లేని యెడల ఇందిరా పార్కు వద్ద ధర్నానే కాదు రానున్న రోజుల్లో గొల్ల కురుమల అందరిని ఐక్యం చేసి ప్రజాభవన్



ముట్టించడానికి కూడా వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో చర్లపాలెం సొసైటీ అధ్యక్షులు గజ్జి మల్లయ్య, ఎద్దు మహేష్, గాజు చంద్రశేఖర్, గజ్జి యాకయ్య, తండ నరేష్, గజ్జి బీమయ్య, గజ్జి మురళి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు



నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 15(నిజం న్యూస్ ) నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం మిని స్టేడియం నర్సంపేటలో ఉచిత వైద్య పరీక్షలు (బీపీ, షుగర్)నిర్వహించడం జరిగింది.డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూలి వాకర్స్ సభ్యులందరు ఆరోగ్యవంతంగా ఉండాలని ప్రతి నెల నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లిహెల్త్ ఆసిస్టెంట్ గోళి దామోదర్ రెడ్డి, గోడిశాల భాస్కర్, మునిగాల రవిచందర్ రెడ్డి,వీరబోయిన శ్రావన్ కుమార్, మేడ రాము,ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పాలడుగు రవి గార్ల పర్యవేక్షణలో ఉచిత వైద్య పరీక్షలు (బీపీ షుగర్)నిర్వహిస్తున్నామని తెలిపారు.. ఈ యొక్క కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆడెపు సదానందం పుల్లూరి స్వామి గౌడ్ బానోత్ శ్యాంసింగ్ లి, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి లిసంకినేని కృష్ణ లి, లిబిక్కు నాయక్రవీందర్ శంకర్ లాల్ , కోదాటి మోహన్లిగోలి దామోదర్ రెడ్డి లినర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,మరియు మహిళలు పాల్గొన్నారు...

## తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు



తొర్రూరు డిసెంబర్ 15 (నిజం చెప్పుతాం) మహబూబాబాద్ తొర్రూరు పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం యువజన నాయకులు తూనం శ్రవణ్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవకు సంబంధించిన అంశాలు, అన్నదాన ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. సమాజానికి సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని, ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉండాలని చెప్పారు.ఈ వేడుకలో పలువురు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, మరియు పట్టణ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మీరేనా! మేము ఆడించగలం...

**- చిన్నారినీ ఎత్తుకొని ఆడిస్తున్న టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15,( నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని గ్రూప్ 2 పరీక్షలు జరుగు తున్న సందర్భంగా తక్షశిల సెంటర్లో ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకున్నది. గ్రూప్ 2 పరీక్ష రాసే ఒక మహిళ తన చిన్నారిని పరీక్ష హాల్లోకి తీసుకువెళ్లడానికి వీలు లేకపోవడంతో మేమున్నామంటూ అక్కడే డ్యూటీలో ఉన్న టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్, తన సిబ్బంది కలిసి ఆ పాపను తమ చేతుల్లోకి తీసుకున్నారు.అనంతరం పాప తల్లి నిర్భయంగా గ్రూప్ 2 పరీక్ష రాయడానికి వెళ్ళింది. ఆ మాతృమూర్తి పరీక్ష రాసి వచ్చేంతవరకు ఈ పాపను మహిళా పోలీసులు, సీఐ పెండ్యాల దేవేందర్ ఆడించారు. ఈ సంఘటన చూసి అక్కడున్న ప్రజలు టౌన్ పోలీసులను అభినందించారు.

## అటవీ గ్రామాల గుత్తి కోయ ప్రజలకు దుప్పట్లు స్వెటర్స్ పంపిణీ

**- ఏటూరు నాగారం. సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్.**



ఏటూరునాగారం డిసెంబర్15 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:అటవీ గ్రామాల గుత్తి కోయ ప్రజలకు 300దుప్పట్లు220. స్వెటర్స్ .100 మఫ్లర్స్ . పీపుల్ హెల్పింగ్ 0 చిల్డ్రన్స్ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం సీఐ అనుముల శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్ గుత్తి కోయగూడాలు ముసలమ్మతొగూడెం .మోద్యాల తో గూడెం,చింతలపాడు. గుర్రాల బావిలో గూడెం ప్రజలకు పంపిణీ చేశారు.సందర్భంగా వారు మాట్లాడుతూ ఎముకలు కోరికే చలి నుండి అటవి గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించడం కోసం స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో దుప్పట్లు సామాగ్రి అందించడం జరిగిందని. గుడాలలో ఏమన్నా సమస్యలు నెలకొన్నట్లయితే తమ దృష్టికి తీసుకొని రావాలని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు భోగం సంతోష్ .శ్రీకాంత్. ప్రసన్న. అఖిల తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుడికి 5 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలి

**- రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి**



తొర్రూరు డిసెంబర్ 15 (నిజం చెప్పుతాం)అమ్మాపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఈ నెల 10న లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో క్షతగాత్రుడైన హమాలీ స్వార్తి దాస్ కు 5 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం అమ్మాపురం గ్రామంలో ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో నిద్రిస్తున్న హమాలీ స్వార్తి దాస్ చేతి వేళ్ళ మీదిగా లారీ డ్రైవర్ ఏపీ36ఎక్స్0135 నెంబర్ గల లారీని తీసుకెళ్లాడంతో వేల్లు నుజ్జునుజ్జు అయ్యాయని అన్నారు. బిహార్ కు చెందిన హమాలీ కావడంతో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు లారీ ఓనర్ తో కుమ్మక్కై హమాలీకి రూపాయలు 50 వేలు చెల్లించి లారీపై కేసు కూడా పెట్టకుండా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే హమాలీ కి 5 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని, లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి...

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్.**




బయ్యారం:డిసెంబర్.15.(నిజం చెపుతాం )ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని శనివారం బయ్యారం మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారుఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారమే ఎజెండాగా తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని సమరశీల పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుందని, దాంట్లో భాగంగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించుకోవడం కోసం ఈ రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సూర్య ప్రకాష్ తెలిపారు.అదే విధంగా రాష్ట్రంలో రోజు రోజుకు విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోతుందని,ఫుడ్ పాయిజన్ ఘటనలతో విద్యార్థుల బతుకులు తెల్లారుతున్నాయని, హాస్టల్లో ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు... దాంతో పాటు పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్స్ విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు....విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు తెలిపారు...ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు బానోతు సింహాద్రి, మండల నాయకులు లోకేష్, వినయ్, అఖిల్, తరుణ్, అజయ్, మురళి,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన..

**- భూక్య జంపన్న ఆద్వర్యం లోజిల్లా అందత్వ నివారణ సంస్థ, - ఫీనిక్స్ జంపన్న చారిటబుల్ ట్రస్ట్, ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం...**



ఏటూరునాగారం (ములుగు) డిసెంబర్15 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:శంకర కంటి ఆసుపత్రి,జిల్లా అందత్వ నివారణ సంస్థ ఫీనిక్స్. జంపన్న చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ములుగు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరంను మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరంకు కొత్తగూడ గంగారం మండలాల గ్రామాల నుండి 300 మంది హాజరయ్యారు.ఈ శిబిరా నికి పెద్దఎత్తున వృద్ధులు వచ్చి వైద్య పరీక్షలు చేయించు కున్నారు.ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి చూపు, ఇతర సంబంధిత సమస్యల తో బాధపడుతున్న 100 మందికి గాను అందులో 77 మంది ని సర్జరీ నిమిత్తం, ఉచిత ఆపరేషన్ కోసం హైదరాబాదులోని నానక్ రామ్ గూడా ,లోగల శంకర కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సులలో పంపించారు. ఈయొక్క వైద్య శిబిరం విజయవంతం కు పూర్తి సాయ సహకారాలు అందించిన మండల నాయకులకు ప్రజలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జంపన్న చారిటబుల్ ట్రస్ట్ మెంబెర్ జంపన్న మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాసేవే మా లక్ష్యం అని ఈ సందర్భంగా అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం ను ములుగు నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాలలో నిర్వహించినట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణు,గంగారాం మండల అధ్యక్షులు ఈర్ప సూరన్న,మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, అధికార ప్రతినిధి బానోతు నెహ్రూ నాయక్, మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ సంతోష రాణి వెంకటేష్, సాదిరెడ్డి పెల్లి ఎంపిటిసి ననబోతుల స్వప్న లింగన్న యాదవ్ మొండ్రాయి గూడెం బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బంగారి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం స్వామిదాసుకు ఎల్వోసీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 15:ఈరోజు భూపాలపల్లి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన గడ్డం స్వామిదాసు కు రూ.2,50,000/- విలువైన ఎల్వోసీ చెక్కును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. స్వామిదాసు గత కొన్ని రోజులుగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా, చికిత్స నిమిత్తం వారికి ప్రభుత్వం నుండి విడుదలైన చెక్కును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ఎల్వోసి ద్వారా ప్రాణదానం చేస్తున్నాయని అన్నారు.దరఖాస్తు చేసుకున్న కొద్దిగంటల్లోనే ఎల్వోసితో చికిత్స సహాయం పొందుతున్నారన్నారు.

## సాయిబాబా దేవాలయం లో ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు..



**- పలు పూజా కార్యక్రమాలు, అన్నదానం....**



ఏటూరునాగారం డిసెంబర్15 నిజం చెపుతాం జిల్లా బ్యూరో:ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం లో ఆదివారం ఉదయం నుండి దత్తాత్రేయ స్వామికి,బాబాకి పంచామృత అభిషేకాలు, అర్చన కార్యక్రమం దేవాలయం అర్చకులు ఎల్లాప్రగడ భాను ప్రకాశ్ శర్మ, చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, కమిటీ ఆధ్వర్యంలో దత్తాత్రేయ జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం హారతి తర్వాత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదానం పలువురు సహకారంతో నిర్వహించారు. అలాగే అయ్యప్ప స్వామి మాలదారులకు భిక్ష కూడా ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు 2000 వేల మంది కి పైగా విచ్చేసి విజయ వంతం చేశారు.ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి బచ్చు సతీష్, కోశాధికారి వెంకట్రావు, కమిటీ సభ్యులు అతికే సతీష్, నర్సింహా చారి,తిరుపతి, రమేష్ మహిళా కమిటీ సభ్యులు సుశీల,తదితరులు పాల్గొన్నారు

## వాహానం అదుపుతప్పి కింద చనిపోయాడు

**నరసింహుల పేట15(నిజం చెపుతాం) నరసింహుల పేట మండలం లో పెద్దనాగరం స్టేజి సమీపం లో తెల్లారు జామున సుమారు 2.30 గం.లకు రాథోడ్ రాజేందర్, తండ్రి భద్రు, %చీ/శీ% మహారాష్ట్ర. అనే వ్యక్తి వృత్తి రీత్యా హైదరబాద్ లో సెక్యూరిటీ జాబ్ చేస్తూ నివసిస్తూ ఉన్నాడు, తన భార్య ఖమ్మం లో నివసిస్తూ ఉంది, తన భార్య వద్దకు రాత్రి తెల్లవారు జామున తన ద్వి చక్ర వాహనం పై వెళ్తుండగా అదుపుతప్పి కింద పడిపోవడంతో తలకు బలమైన గాయమై అక్కడికి అక్కడే చనిపోయాడు, ఆతని భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం అయినది.**

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# చక్కగా చదువుకుని మంచి పేరు తేవాలి...

**- ఎంపీ, ఎమ్మెల్యే మేఘా రెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 15 (నిజం చెపుతాం)ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి కలిసి వనపర్తి కస్తూర్బా గాంధీ, గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలోఎంపీ మల్లు రవి మాట్లాడుతూ. కస్తూరుబా గాంధీ పాఠశాల మీ ఇంటికన్నా 3 రేట్లు మంచిగా ఉంటోంది.. మేం చదువుకునే కాలంలో సరిగా వసతులు లేవు.. ఇప్పుడు చాలా బాగున్నాయి.. నేను సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో చదువుకున్న.ఏమ్మెల్యే.ఎంపీ అయినా మీరు కూడా బాగా చదువుకొని ఉన్నంత స్థాయి లో ఉండాలి అన్నారు.. ఇక్కడ మంచి సౌకర్యాలు ఉన్నాయి.. పేద తరగతి విద్యార్థులకు మాత్రమే కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో ఉన్నాయి అన్నారు.బాగా చదువు కష్టపడి చదువుకొని గవర్నమెంట్ గిఫ్ట్ ఇవ్వాలి, రేపు మంచి సమాజాన్ని తయారు చేయాలి. మీరు మంచి మేధావులుగా అయ్యో అవకాశం మీచేతులు ఉన్నది.. మీరు తల్లిదండ్రులుకు మంచి పేరు తావాలి. మీరు గ్రామంనీకు పేరు తావాలి ,మీరు చదువు కావలసిన అన్ని వసతులు కల్పించే నా బాధ్యత తీస్కోనటున అన్ని అన్నారు. పార్లమెంటుకు సంబంధించిన నిధులు 5 కోట్ల రూపాయలు సోషల్ వెల్ఫేర్ స్కూల్ కి ఖర్చు చెయ్యాలి అన్ని మూడు జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లకు చెప్పాను పాఠశాల పైన 5 కోట్ల ఖర్చు చేస్తా అన్నిఅన్నారు.150 కోట్లతో ఇంటర్నేషనల్ సమీకృత భవనం.వనపర్తి లో సమీకృత భవనం మంజూరు అయింది దాదాపుగా 2500 మంది స్టూడెంట్స్ చదువుకోడానికి వెసులుబాటు ఉంటుంది. దీనిని ఇంటర్నేషనల్ లెవల్ మాదిరిగా తయారు చేస్తాం దీనికి దాదావు 150 కోట్ల తో రూపాయలతో నిర్మాణం చేపడుతున్నాం. ఇక్కడ అన్ని రకాల సదుపాయాలు కల్పించి. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా చేస్తాం అని అన్నారు మాట్లాడారు.గత ప్రభుత్వంలో పాఠశాలలో అభివృద్ధి పరచకుండా ఇబ్బందులకు గురి చేశారు.మనకు తెలంగాణ వచ్చినాపుడు 17వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్ర ని అప్పుల రాష్ట్ర గా మార్చారు. గత పాలకులు 7 లక్షలు కోట్ల రూపాయలు అప్పులు చేసి వెళ్లారు దాని గాను 6 కోట్ల వడ్డీ కడుతున్నాం. దాని వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికగా ఇబ్బంది లో ఉంది.. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం అన్ని సదుపాయిలు కోసం డబ్బులు లేక కొంచం కొంచం సారి చేస్తున్నామ్ అన్నారు ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజవర్గంలో ఉన్న కస్తూర్బా గాంధీ,గురుకుల స్కూల్ లో గత పాలకుల పాలనాలో 10 సంవత్సరాల కాలం సమస్యలు పెట్టి వెళ్లారు,ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో మేం చెప్పిన అన్నింటిని తీరుస్తామన్నారు. కేజీవీబీ స్కూల్ సంబంధించినవి నిధులు సెంట్రల్ నుంచి స్టేట్ నుచి ఫండ్స్ కొంత భాగంగా వస్తాయి. మీకు ఎలాంటి సమస్యలు లేకుండా మేం చూసుకుంటాం అన్ని అన్నారు సక్కగా చదువుకోవాలి మీకు కావలసిన అన్ని వసతులు కల్పిస్తాం మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి, మీరు కష్టం పడి బాగా చదువుకోవాలి ఉన్నత స్థాయి ఎదగాలని వనపర్తి మంచి పేరు తీసుకురావాలని అన్ని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పూటపాకాల మహేష్, మాజీ పీసీసీ డెలిగేట్ సభ్యులు శంకర్ ప్రసాద్, ఎంపీపీ కిచ్చా రెడ్డి , ఎంపీపీ శంకర్ నాయక్, కౌన్సిలర్లు, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి మైనారిటీ నాయకులు రహీం, స్కూల్ ప్రిన్సిపాల్, కేజీవీబీ అధికారి శుభలక్ష్మి, స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 15 (నిజం చెపుతాం)జిల్లాలో 31 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్-%××% పరీక్ష.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.సెక్షన్163 బి ఎన్ ఎస్ ఎస్(144సెక్షన్)అమలు.నేడు గ్రూప్ - %××% రాత పరీక్షలకు సంబంధించి వనపర్తి జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పరిశీలించారు. పరీక్ష సరళిని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పరిశీలించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మరియు పాఠశాల, ప్రభుత్వ బాలుర డిగ్రీ మరియు పీజీ కళాశాల తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో మొత్తం 31 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఎస్పీ తో పాటు వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, వనపర్తి సీఐ, క్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షా

**- అదనపు కలెక్టరు జి.వెంకటేశ్వర్లు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 15 (నిజం చెపుతాం)తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షల్లో మొదటి రోజు ఆదివారం ఉదయం పెపర్ 1, మధ్యాహ్నం పేపర్ 2 నిర్వహించగా పరీక్షలు పకడ్బందీగా ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు.అదనపు కలక్టర్ ఉదయం వనపర్తి పట్టణంలోని అనూస్ అకాడమీ స్కూల్లో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి పరీక్షలను పర్యవేక్షించారు.జిల్లాలోని 31 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 8569 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా పేపర్ 1 కు ఉదయం 4408 మంది హాజరయ్యారన్నారు. 4161 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని,51.4 శాతం హాజరు శాతం నమోదు అయినట్లు తెలిపారు.మధ్యాహ్నం జరిగిన రెండవ పేపరుకు 4381 మంది అభ్యర్థులు హాజరు కాగా 4188 మంది అభ్యర్థులు గైర్హాజరు డయినట్లు తెలిపారు. మొత్తంగా జిల్లాలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు తెలియజేశారు.

# చందుర్తి మండలం రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



చందుర్తి డిసెంబర్ 15(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల రజక సంఘం 2025-2027 సంవత్సరాలకు సంబంధించిన కార్యవర్గ ఎన్నికలను జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవయ్య మడేల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ ఎన్నికలలో చందుర్తి మండల రజక సంగం అధ్యక్షునిగా సుద్దాల నరసయ్య(చందుర్తి) ఏకగ్రీవంగా ఎన్నిక రావడం జరిగింది, అలాగే ఉపాధ్యక్షునిగా మారుపాక దేవరాజు(లింగంపేట), ప్రధాన కార్యదర్శిగా వనపర్తి సతీష్(మర్రిగడ్డ), కార్యదర్శిగా ఒరగంటి రాజు( నర్సింగాపూర్ ), కోశాధికారిగా కొడగంటి గంగాధర్(మల్యాల)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవయ్య మడేల్ మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికైన సుద్దాల నరసయ్య కు కొత్తగా ఎన్నుకున్న పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తగా ఏర్పడ్డ పాలకవర్గానికి అన్ని విధాల సహాయ సహకారాలు జిల్లా కార్యవర్గం నుండి అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు మొగిలి అంజయ్య, వేములవాడ రూరల్ యూత్ అధ్యక్షుడు రేవంత్ కుంటయ్య, చందుర్తి మండలం లోని అన్ని గ్రామాల అధ్యక్షులు, సభ్యులు, లింగంపల్లి రాములు, మారుపాక మహేష్, కొన్నాల శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మోహిని కుంట మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

చందుర్తి డిసెంబర్ 15(నిజం న్యూస్): చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీ మోహిని కుంట మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.. ప్రభుత్వ విప్ కు ఆలయ అర్చకులు భాజ భజంత్రీలు, డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు... వారు మాట్లడుతూ ప్రతి ఏటా సట్టి మాసంలో ఆ స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు..1995 జిల్లా పరిషత్ సభ్యునిగా ఉన్న నాటి నుండి శ్రీ మోహిని కుంట మల్లికార్జున స్వామి వారి కళ్యాణానికి రావడం జరుగుతుందని తెలిపారు.. స్వామి వారి కల్యాణానికి మన ప్రాంతం నుండి కాక ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వస్తారని అన్నారు.. స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకొన్నారు.. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు



ఉంటాయని పేర్కొన్నారు.. స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా



సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకొన్నారు..

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి ని కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్...



వెల్దండ డిసెంబర్ 15 (నిజం చెపుతాం) నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతీలాల్ నాయక్, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మరియు తదితరులు ఆదివారం నాడు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షులు మా నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల అభివృద్ధికి చేపట్టవలసిన పలు కార్యక్రమాల గురించి వారికి వివరించగా వారు సానుకూలంగా స్పందించారు.

# సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి

తంగళ్లపల్లి, డిసెంబర్ 15, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా సమీకృత భవనాల వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు ప్రభుత్వ పక్షాన హాజరై మాట్లాడిన కేకే మహేందర్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఉన్నత చదువులు చదివించాలని లక్ష్యంతోని గత కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ఆర్ గారు ఏర్పాటు చేసినటువంటి కస్తూర్బా గాంధీ స్కూళ్లను గత బిఆరెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వీరికి రావాల్సిన హక్కులు కల్పించలేని స్థితిలో తప్పుదోవ పట్టించిందని ప్రతిపక్షంగా పిసిసి ప్రెసిడెంట్ గా ఉన్న రేవంత్ రెడ్డి బాధలను గుర్తించి అండగా ఉంటామని చెప్పి మాటి ఇవ్వడం జరిగింది. ఆ మాట ప్రకారమే ప్రభుత్వంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ వీరంతా కుటుంబ సభ్యులుగా భావించి వీరి యొక్క బోధన, వసతి కోసం సమాన పనికి సమాన హక్కుల కోసం పోరాడుతున్న ఉద్యోగులకు, ఆ హక్కుల నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సిరిసిల్ల నియోజక వర్గ కేకే మహేందర్ రెడ్డి తెలియ జేశారు. 9సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా హామీల అమలు చేయాలని గత ప్రభుత్వ దద్దమ్మలు ఈరోజు అండగా ఉంటామని చెప్పడం విడ్డూరమైన అంశం అని, అడ్డ దారుల్లో రాష్ట్రంను అప్పుల్లోకి నెట్టి, జీవితాలతో ఆడుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రభుత్వంలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది మీరు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగేలా చూస్తానని సమ్మె జరుగుతున్న వద్ద సంఘీభావం తెలిపిన కేకే మహేందర్ రెడ్డి. వీరి వీరి వెంట సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, జిల్లా సేవా అధ్యక్షుడు మొర రాజు, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు గోనే ఎల్లప్ప, పట్టణ ఉపాధ్యక్షుడు అన్నల్దాసు భాను, మాజీ ఎంపిటిసి బైరినేని రాము, హ్యూమన్ రైట్స్ నాయకుడు గుగ్గిళ్ళ భరత్, పట్టణ నాయకులు గంభీరావుపేట ప్రశాంత్, అల్లం సాయి, అంకార మహేశ్ తదితరులు ఉన్నారు.




## ఆర్థిక సహాయం చేసిన ఏర్వ సాయి ప్రసాద్ యాదవ్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 15 (నిజం చెపుతాం) వనపర్తి మండలం,అచ్చుతాపురం గ్రామం లో మచ్చ చంద్రయ్య గడ్డివాము ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని బూడిద కావడం జరిగింది. రైతు కష్టాన్ని ఇబ్బందులను చూసి. బీ.గాంధీ వనపర్తి జిల్లా యువనాయకుడు ఏర్వ సాయి ప్రసాద్ యాదవ్ దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి, రైతు కష్టాన్ని ఇబ్బందులను తెలుసుకొని, ఏర్వ సాయి యాదవ్ మానవతా దృక్పథంతో, రైతు కుటుంబానికి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, ఎరుకలి రమేష్, కిట్టు గౌడ్, మహేష్, అంజి, శేఖర్, సాయి నరేష్ మరియు సురేష్ నాయుడు గారు పాల్గొన్నారు..

## సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి వర్ధంతి సందర్బంగా విగ్రహానికి పూలమాలలు అర్పించిన కార్పొరేటర్లు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 15( నిజం చెబుతాం ) నిజాం మెడలు వంచిన దిశాలి, హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తం చేసిన ధైర్య శీలి, 530 కి పైగా సంస్థానాలను దేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి,స్వాతంత్ర సమరయోధుడు, సిసలైన దేశభక్తుడు,భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆదివారం రామంతపూర్ ప్రధాన రహదారి హెూమియోపతి కళాశాల ఎదురుగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మరియు హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ లికక్కిరేణి చేతన హరీష్ ముఖ్య అతిథులుగా పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారితోపాటు కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ ముత్తినేని జగదీష్, మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రేవు నరసింహ కురుమ, సంజయ్ పటేల్,రామంతపూర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి సంకురి కుమారస్వామి, హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లా చారి, చింత కింది ప్రవీణ్, కందకట్ల దయానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కరాటే మనిషి ఆత్మవిశ్వాసన్ని పెంచుతుంది : వైఎస్ఆర్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 15 ( నిజం చెబుతాం ) మేడ్చల్ నియోజకవర్గం ఎదులాబాద్ లోని డీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో కె ఎల్ బి మరియు అమికబుల్ అకాడమి వారి ఆధ్యర్యంలో నిర్వహించిన మొదటి జాతీయ ఓపెన్ తైక్వాండో పోటీలను ప్రారంభించి పోటీలను ఆసక్తిగా తిలకించిన మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 500 మంది తైక్వాండోలో శిక్షణ పొందిన యువతీ యువకులు పోటీ పడుతున్న పోటీలు నిర్వహించడం గొప్ప పరిణామం అని,అదే విధంగా దేశంలో యువతీ యువకుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారికి మెరుగైన శిక్షణ అందించడం ద్వారా వారు అంతర్జాతీయ వేదికలపై భారతదేశ పతాకాన్ని సగర్వంగా చాటి చెప్పే విధంగా తయారయ్యేందుకు ఇతోధికంగా కృషి చేస్తున్న ఇటువంటి అకాడమీల యొక్క కృషిని మనమందరం అభినందిస్తూ మన పిల్లలను కూడా వారి ఆసక్తులకు అనుగుణంగా వారిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

# సింగిరెడ్డి పద్మారెడ్డిని పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,త్వరగా కోలుకొని ప్రజాసేవలో ఆకాంక్ష

### - కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపిన సింగిరెడ్డి పద్మారెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 15( నిజం చెబుతాం )బోడుప్పల్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి గత నెలలో లిఫ్ట్ ప్రమాదంలో గాయపడిన నేపథ్యంలో సింగిరెడ్డి పద్మారెడ్డిని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, టి పిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,పిర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ డిప్యూటీ మేయర్ కొత్త రవి గౌడ్,స్రవంతి కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్లు పలువురు నాయకులు సింగిరెడ్డి పద్మారెడ్డిని పరామర్శించారు.త్వరగా కోలుకొని ప్రజాసేవ కార్యక్రమాలలో పాల్గొనాలని పలువురు కాంగ్రెస్ నేతలు ఆకాంక్షించారు. తనపై ప్రేమాభిమానాలతో పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు శ్రేయోభిలాషులకు సింగిరెడ్డి పద్మారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# న్యాయవాద వృత్తిలో 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న టె%శీ%కటి వెంకటేశ్వర్లు కు అభినందనలు

### - వామపక్ష భావజాలమే నన్ను న్యాయవాదిగా నడిపించింది
### - ప్రముఖ న్యాయవాది టె%శీ%కటి వెంకటేశ్వర్లు ప్రజా సంఘాల సన్మానం

తిరుమలయపాలెం డిసెంబర్ 15 ( నిజం చెప్పుతాం న్యూస్ )న్యాయవాద వృత్తిలో ఉంటూ, సమాజానికి తన వంతు సహకారం చేస్తూ 30 వసంతాలు పూర్తి చేసుకున్న ప్రముఖ న్యాయవాది టెంకటి వెంకటేశ్వర్లు భారత ప్రజాతంత్ర యోజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ అభినందనలు తెలియజేశారుస్థానిక గజ్జల వెంకటయ్య భవనంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీను అధ్యక్షతన జరిగిన వెంకటేశ్వర్లు సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ వెంకటేశ్వర్లు మంచి న్యాయవాదిగా కాకుండా సమాజానికి కూడా ఉపయోగపడ్డారని ఆయన సందర్భంగా అన్నారు. పేదవారిని అక్కున చేర్చుకోవడం వెంకటేశ్వర్లు చిన్నప్పుడు విద్యార్థి ఉద్యమం నేర్చుకున్నారని అని గుర్తు చేశాడు. డబ్బులు లేకుండా వాదించే న్యాయవాదిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన అన్నారు. వెంకటేశ్వర్లు అంటే న్యాయవాదులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు తుషాకు లింగయ్య, ముమ్మడి సతీష్ లు మాట్లాడుతూ టెంకటి వెంకటేశ్వర్లు లాంటి న్యాయవాదులే మా ఆదర్శం అన్నారు. ఈ సందర్భంగా కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఈ మండలానికి పిండిప్రోలు గ్రామానికి పేరు తెచ్చిన న్యాయవాది వెంకటేశ్వర్లు అని అన్నారు. ఈ సందర్భంగా టెంకటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శనివారం నాడు 30 వసంతాలు పూర్తి చేసుకోవడం, సంఘంలో మంచి గౌరవం రావటానికి కారణం అలాంటి విద్యార్థి ఉద్యమమైనని, వామపక్ష భావజాలంమే నన్ను ముందు నడిపిందని ఆయన సందర్భంగా అన్నారు. శనివారం నాడు న్యాయవాదిగా ఇంత మంచి పేరు తెచ్చుకోవడానికి కారణం అనాడు విద్యార్థి దశలో నేర్చుకున్న విద్య అని అన్నారు. ఈ 30 సంవత్సరాల్లో సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అంగిరేకుల నరసయ్య, నెర్సుల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు, కొలిచలం స్వామి, పద్మనాభుల సుధాకర్,డివైఎఫ్ఐ నాయకులు దాసరి మహేందర్,కొమ్ము నాగేశ్వరరావు, జిఎంపిఎస్ నాయకులు లింగస్వామి,బాబు, మహిళా సంఘం నాయకురాలు అల్లి యశోద తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సంతోషిమాత వార్షికోత్సవ మహోత్సవ జాతర



లోకేశ్వరం డిసెంబర్ 15 ( నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని గ్రామంలో గత రెండు రోజులుగా వార్షికోత్సవ మహోత్సవ జాతర ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించింది. వార్షికోత్సవంలో భాగంగా శనివారం గంగానీళ్ళ జాతర నిర్వహించారు. ఆదివారం రోజున యజ్ఞం మరియు మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమానన్ని నిర్వహించారు. వార్షికోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో భక్తులతో సంతోషిమాత మందిరం జన సముద్రంగా మారింది. గత 19 సంవత్సరాల నుండి గ్రామ ప్రజలు నియమ నిష్ఠలతో ఒక్కపొద్దులతో అమ్మవారికి పూజల చేస్తారు.కోరిన వారి కోరికలు తీరుస్తూ భక్తులకు కొంగు బంగారంగా ఉంటూ ప్రతి కుటుంబంలో సంతోషాన్ని నింపుతూ సంతోషిమాత గా బామ్ని కే గ్రామం లో వెలిసింది. భక్తులు మొక్కుకున్న కోరికలను తీర్చుకున్నారు. పిల్లలను బంగారం (బెల్లం ) తో తూకం వేసి మొక్కులు తీర్చుకున్నారు.

# ఒకే ఒక్కడు... 18,500 మొక్కలు

### - పర్యావరణ యజ్ఞానికి బలరాముడి చిరుచేయూత
### - సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో 209 మొక్కలు నాటిన సీఎండీ ఎన్.బలరామ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ ట్రీ మ్యాన్ అవార్డు గ్రహీత, సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ ఆదివారం నాడు సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో స్వయంగా పార పట్టుకుని 209 మొక్కలను నాటి పర్యావరణ స్ఫూర్తిని చాటారు. దీనితో ఆయన రికార్డు స్థాయిలో 18, 500 మొక్కలు నాటడం పూర్తి చేశారు. దేశంలో ఈ విధంగా ఒక అత్యున్నత అధికారిగా ఉంటూ వేలాది మొక్కలు నాటిన ఘనత ఎన్.బలరామ్ కే దక్కుతుంది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్బన ఉద్గారాలు పెరిగి గ్లోబల్ వార్మింగ్ కు దారి తీస్తున్న క్రమంలో వరదలు, కరవు లాంటి ప్రకృతి విపత్తులు తరచూ సంభవిస్తున్నాయని,ఇకనైనా మానవాళి మేల్కొని మొక్కలు నాటుతూ భూమాతను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నేపథ్యంలో తాను స్వయంగా ఇప్పటివరకు ఆరు జిల్లాలలో 40 చోట్ల పైగా మొక్కలను పెద్ద సంఖ్యలో నాటానని ఇందులో 35కు పైగా మినీ ఫారెస్టులుగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇది తనకు ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని, ముఖ్యంగా నాటిన మొక్కల్లో 90 శాతంపైగా వృక్షాలుగా మారడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం మూడు మొక్కలు నాటాలని, వాటిని పెంచాలని సూచించారు. శ్రీ ఎన్ బలరామ్ ఐదేళ్ల క్రితం ఈ మొక్కలు నాటే మహా యజ్ఞానికి స్వీకారం చుట్టారు. 2019 జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా 108 మొక్కల్ని కొత్తగూడెం బంగ్లోస్ ఏరియాలోనాటడంతో ఈ ప్రస్థానం ప్రారంభమైంది. అప్పటి నుండి ఆయన సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో ఖాళీ ప్రదేశాల్లో ప్రతి ఏడాది మొక్కలు నాటుతూ వస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ నాటికి ఆయన 18 291మొక్కలు నాటారు. ఆదివారం ఆయన సింగరేణి థర్మాలు విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా అక్కడి ఖాళీప్రదేశంలో మరో 209 మొక్కలు నాటి 18,500 మైలురాయిని చేరుకున్నారు. తాను నాటిన మొక్కల ప్రదేశాలు అన్నిటికీ ఆయన జియో టాగింగ్ చేశారు. నిత్యం ఆ మొక్కలు ఎలా పెరుగుతున్నాయి అనేది తన కార్యాలయంలో జియో టాగింగ్ ద్వారా పరిశీలిస్తుంటారు.



నేడు ప్రపంచానికి యుద్దాల కన్నా పర్యావరణ విధ్వంసం వల్లనే ప్రమాదం ఎక్కువగా ఉందని, కనుక ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం పై శ్రద్ధ వహించాలని భూమాతను రక్షించుకోవడానికి నడుం కట్టాలని పిలుపునిచ్చారు.

# శ్రీ దత్త జయంతి సందర్భంగా శ్రీ శిరిడి పుష్కర ద్వారక సాయి బాబా మందిరంలో ప్రత్యేక పూజలు

భద్రాచలం డిసెంబర్ 15 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడు మండలం సారపాక లోని శ్రీ శిరిడి పుష్కర ద్వారకా సాయి బాబా మందిరంలో ఆలయ కమిటీ ఆదివారం బ్రహ్మ, విష్ణు,శివ, స్వరూపుడైనటువంటి శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5:15 నిమిషాలకు కాగడ హారతి 6:00 గంటలకు గణపతి పూజ,పుణ్య ప్రవచనము ,బాబా,దత్తాత్రేయ స్వామి, పంచామృతాలతోరుద్రాభిషేకము,అనంతరం నూతన వస్త్రాలంకరణ, నిరాజనపు మంత్రపుష్పం, 9:00 గంటలకు లక్ష్మి గణపతి, దత్త ,సాయి, నవగ్రహ, మృత్యుంజయ హోమాలు మధ్యాహ్నం12:00 గంటలకు మధ్యాహ్న హారతి అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే బాబా మందిరంలో ఎంతో అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి ఆలయంలో బాబా వారికి హారతి పూజలు ప్రతి గురువారం మందిరంలో అన్నదానకార్యక్రమంనిర్వహిస్తున్నామన్నారు కావున భక్తులు ఈ కార్యక్రమం పాల్గొని బాబా వారి అనుగ్రహం పొందవలసిందిగా అదేవిధంగా ఆలయ అభివృద్ధి కొరకు ధన ధాన్య వస్తురూపైన సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధికి సహకరించగలరని కోరారు వివరాలకు సెల్ నెంబర్ ను 9963666859 సంప్రదించి గాని ఫోన్ పే గూగుల్ పే ద్వారా గాని సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలోసాలువేరు ఈశ్వరయ్య,సింగమనేనివిజయభాస్కరరావు ,ఇళ్ల శ్రీనివాసరావు, త్రిపురనేని కృష్ణారావు,అక్కిరభాస్కరాచారి ,రాట్నాలనాగేశ్వరరావు ,రాట్నాలరామకృష్ణ ,కొత్తపల్లి సత్యనారాయణ ,వేటగాని వెంకటేశ్వరరావు ,దునివాడ గిరి, నలజాల ఆదినారాయణ, తలసీల సునీల్ దత్ సంతోష్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మాలాధారులకు సామూహికంగా ఇరుముడి కట్టిన యాకయ్య గురుస్వామి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 15 (నిజంచెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన అయ్యప్ప స్వామి మాల ధరించి 41 రోజులు స్వాత్వికాహారం తీసుకుంటూ, ఏకభుక్తా భోజనం చేస్తూ కఠిననియమాలను పాటించి దీక్ష కాలం పూర్తి చేసిన స్వాములకు యాకయ్య గురుస్వామి ఆదివారం సామూహికంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో స్వయంబుగా వెలసిన శ్రీశ్రీశ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో యాకయ్య గురుస్వామి అయ్యప్ప మాల ధరించిన 50 మంది స్వాములకు ఇరుముడి కడుతుంటే స్వామియే శరణం అంటూ అయ్యప్ప శరణాలతో ఆలయం ప్రతిధ్వనించింది. మునుపు ఎన్నడు లేని విధంగా శివాలయంలో జన జాతర తలపించి అయ్యప్ప శరణాలతో మారుమ్రోగింది. అనంతరం మాలాధారులకు ప్రత్యేకంగా తయారు చేసిన ప్రసాదాలు స్వాములు, భక్తులు స్వీకరించారు. ముందుగా శివాలయం పీఠంలో నిత్య పూజలో భాగంగా గణపతి, సుబ్రమణ్యం, నెయ్యాభిషేక ప్రియుడు నారికెళ్లస్వాములకు అష్టోత్తర నామాలతో గురుస్వామి విద్యాసాగర్ రెడ్డి గురుస్వామి యాకయ్యతో పూజలు చేయించారు. కఠిన నియమాలను ఆచరించి (41 రోజులు) మండల దీక్ష కాలం పూర్తి చేసిన మాలాధారులు అయ్యప్ప స్వామికి ఎంతో ప్రీతికరమైన అభిషేక ప్రియుడికి ఇరుముడి నెయ్యి సమర్పించేందుకు వివిధ వాహనాల్లో శబరిమలై బయలుదేరారు.

# సి.సి-రహదారుల నిర్మాణ పనులకు శ్రీకారంచుట్టిన ఎమ్మెల్యే

భద్రాచలం డిసెంబర్ 15 ( నిజంచెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:నియోజకవర్గఅభివృద్ధిప్రజాసంక్షేమంలోభాగంగాతెలంగాణాప్రభుత్వం,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్విభాగమువారిసహకారంతోదుమ్మగూడెంమండలంలోనిచినబండిరేవుగ్రామం, తదితర కాలనీల్లో సుమారు "పద్దెనిమిది సిసి రహదారులను సుమారు ఎనభై, ఆరు లక్షల"అంచనావ్యయంతోకూడినఅంతర్గతసిసిరహదారులనిర్మాణపనులకుశ్రీకారంచుట్టేందుకుహాజరై,అభివృద్ధికిబాటలువేస్తున్నప్రజానాయకులు-భద్రాచలంనియోజకవర్గ శాసనసభ్యులుతెల్లంవెంకటరావు,ఈకార్యక్రమంలో,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ,దుమ్ముగూడెం సిఐ అశోక్,పోలీస్'సిబ్బందిమండలఅధ్యక్షులునాయకులు లంక అబ్బులు,శివాజీ, సాంబశివరావు, పిలక వెంకట్రెడ్డి కోడి చంటి, భీమరాజు,పాయం వెంకటేష్, నరేంద్ర,శివ,రంజిత్ పాల్గొన్నారు.

# సింగరేణి కి కృతజ్ఞతలు తెలిపిన రామానుజవరం గ్రామస్తులు

### - సింగరేణి 38మందికి ఉచిత కంటిఆపరేషన్లు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ డిసెంబర్15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో శనివారం రామానుజవరం గ్రామపంచాయతీలోని కొండాయిగూడెం, శ్రీకృష్ణాపురం, రామానుజవరం, అయోధ్యనగర్ గ్రామాలకు చెందిన 38 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించినట్లు కంటివైద్యనిపుణులు డాక్టర్ సంజీవరావు తెలిపారు. సింగరేణి సంస్థ యాజమాన్యం కంటిఆపరేషన్లు చేయించుకున్నవారికి ఉచితంగా మందులతో పాటు భోజన, రవాణా సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా ఆస్పత్రి డీవైసీఎంవో మేరీకుమారి, వైద్యసిబ్బంది ఉషారాణి, పూర్ణచందర్, రవి, గిరిప్రసాద్, ఇందుప్రియ, కుమార్, దుర్గాప్రసాద్, రామానుజవరం మాజీ సర్పంచ్ బాడిశ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో మృతి చెందిన సింగరేణి కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### - మణుగూరు ఏరియా ఓసి -2 ఆపరేటర్ల ఔదార్యం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఓసి-2 ఏ రిలే ఆపరేటర్ల ఆధ్వర్యంలో తమ షిఫ్ట్ లోనే పంపు ఆపరేటర్ గా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పీ వి కాలనీ వాసి రుద్రాక్షల కృష్ణ కుటుంబానికి ఆదివారం నాడు పీవీ కాలనీలో వారి నివాస గృహానికి చేరుకుని ఏ రిలే షిఫ్ట్ ఇన్ చార్జ్ ఎం నరసింహారావు చేతుల మీదుగా డబ్బయి మూడు వేల ఐదువందల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ ఆపదలో ఉన్న తమ తోటి ఉద్యోగి కుటుంబానికి ఆర్థికంగా ఆపన్న హస్తం అందజేసి మేమున్నామంటూ కొండంత మనోధైర్యాన్ని నింపటం ఓదార్పునివ్వడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆపరేటర్ల సేవలను ఆయన కొనియాడారు. తమ తోటి ఉద్యోగులే కాకుండా కష్టాల్లో ఉన్న అనేకమందికి అనేక విధాలుగా పలు సందర్భాలలో తోడ్పాటునందించిన ఏ రిలే ఉద్యోగులను ఆయన ప్రశంసించారు. అందరితో ఎంతో స్నేహభావంగా ఉండే కృష్ణ మృతి ఎంతో బాధాకరమని సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అండర్ మేనేజర్ భార్గవ్,ఇంజనీర్ వెంకటరమణ హెడ్ ఓవర్ మెన్ లు సుదీప్, రాజ్ కుమార్, ఏ రిలే ఆపరేటర్ల తరపున ప్రతినిధులుగా సయ్యద్ నయమత్ హుస్సేన్, కె మల్లికార్జునరావు, భాగం రవికుమార్, గిరీష్ రెడ్డి, శ్రీధర్, చెన్నుపాటి హనుమాన్ బాబు,కొత్త సత్యనారాయణ, ఎండి యాకూబ్ పాషా, అన్నం రాజేందర్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# కరాటి'లో ప్రతిభ కనబరించిన వారికి ప్రసంశ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం డిసెంబర్ 15 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రముఖ అంతర్జాతీయ కరాటే అసోసియేషన్ (జపాన్) వారి గుర్తింపు పొందిన సంస్థ వారిచే, కరాటే నైపుణ్యులు,సినీ ప్రముఖులు సుమన్ ఆర్గనైజింగ్ సభ్యుల ద్వారా భద్రాచల ఐటిడిఏ గిరిజన భవన్ నందు కరాటే టోర్నీ నిర్వాహకులు జల్లెల శ్రీనివాసరావు మరియు బ్లాక్ బెల్ట్ ముత్తూ సమన్వయం తో జరిగిన కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి "గ్రాండ్ బెల్ట్స్ (రెడ్ బెల్ట్, బ్లాక్ బెల్ట్) మరియు సంబధిత ప్రసంశ పత్రాలను" అందజేసిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థుల దశ నుండే శారీరిక నైపుణ్యానికే కాకుండా సామాజిక రక్షణకు సైతం దోహదపడేలా ఎంతో మందిని కరాటే వీరులుగా తీర్చిదిద్దుతున్న కరాటే నైపుణ్యుడు, బ్లాక్ బెల్ట్ నిర్వాహుకుడు ముత్తూ సేవలను అభినందిస్తూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో టోర్నీ ఆర్గనైజర్లు, ప్రతినిధులు, కరాటే శిక్షకులు, విద్యార్థులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి రెస్క్యూ టీం ను అభినందించిన సిఎండి ఎన్. బలరాం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 నిజం చెపుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాసింగరేణి మణుగూరు ఏరియా పంచ్ ఎంట్రీ భూగర్భగనిలో గత వారం రోజుల క్రితం అధిక ఉష్ణోగ్రతతో కూడిన భూగర్భ జలాలు అధికం కావడంతో సింగరేణి ఆపరేషన్ రెస్ట్ టీం రంగంలోకి దిగి కొన్ని లక్షల క్యూబిక్ మీటర్ల జలాలను బయటికి పంపటములో " అత్యంత సాహసోపేతాన్ని " ప్రదర్శించి బావి జీవిత కాలాన్ని కాపాడ కలిగింది దాంతో ఊపిరి పీల్చుకున్న రక్షణ బృందాలు. ఇటీవల సంభవించిన స్వల్ప భూకంపానికి " బుగ్గ " అధిక ఉష్ణోగ్రత నీరు భూగర్భంలోని నీరు జలపాతాల రూపేనా పొంగి భావి మునిగిపోయే పరిస్థితి ఏర్పడడంతో వేలాది హెచ్పి ల మోటార్లతో రంగంలోకి దిగిన రెస్కి టీం భయానకమైన వాతావరణంలో సైతం తమ చతురతను చాటి పంచ్ ఎంట్రీ జీవిత కాలాన్ని కాపాడ కలిగింది దీంతో ఊపిరి పీల్చుకున్న సింగరేణి యంత్రాంగం. సింగరేణి రెస్క్యూ టీం ను అభినందించిన చైర్మన్ సిఎండి ఎన్ బలరాం మరియు ఇతర డైరెక్టర్లు. దీంతో భవిష్యత్తులో



ఇలాంటి జల విపత్తు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడానికి సరికొత్త ప్రణాళికలతో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ రక్షణాధికారులతో చర్చించి కార్పొరేట్ అధికారులకు ఒక నివేదికను సమర్పించినట్లు అత్యంత విశ్వాసనీయమైన సమాచారం . రెస్క్యూ టీం ఆపరేషన్ సేవలను యావత్ సింగరేణి ప్రశంసించింది.

# అయ్యప్ప స్వాములు బాబా ఫసియుద్దీన్కి కృతజ్ఞతలు తెలియజేసారు



జూబ్లీహిల్స్ డిసెంబర్ 15(నిజం చెపుతాం న్యూస్ )జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ అయ్యప్ప స్వాములు బోరబండలో శబరి గిరిరేశ మహా పాదయాత్ర సమితి ఆధ్వర్యంలో బోరబండ కార్పొరేటర్ మహమ్మద్ బాబా ఫసియుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు శబరిమల యాత్రలో తమకు కిట్లను అందించినందుకు అయ్యప్ప స్వాములు మహ్మద్ బాబా ఫసియుద్దీన్కు కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమం సైట్-2లోని క్యాంపు కార్యాలయంలో జరిగింది. అయ్యప్ప స్వాములు నవంబర్ 1న హైదరాబాద్లోని బోరబండ నుంచి యాత్రను ప్రారంభించి డిసెంబర్ 7న శబరిమలకు చేరుకున్నారని పేర్కొన్నారు. తమ తీర్థయాత్రలో తమకు ఎంతగానో సహకరించిన మహమ్మద్ బాబా ఫసియుద్దీన్కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వినాయకరావునగర్ బస్తీ అధ్యక్షుడు ఎస్.ఆనంద్ మహేంద్రగౌడ్ లఖనా నాయక్ జీవన్ తదితరులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



– కీర్తి శేషులు టీక్యా నాయక్ జ్ఞాపకార్థంగా వెంకన్నగూడ తండాలో వాటర్ ప్లాంట్

షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 15 ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని వెంకన్నగూడ తండ గ్రామపంచాయతీలో కీర్తి శేషులు టీక్యా నాయక్ జ్ఞాపకర్థంగా డాక్టర్ ఆనంద్ నాయక్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ను ఆదివారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. డాక్టర్ ఆనంద్ నాయక్ గ్రామ ప్రజల కోసం తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు.గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు బాల్ రాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబర్ ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోర్ర రవి నాయక్, సురేష్, తండా నాయకులు. పాత్లావత్ సక్రూ నాయక్, సభావట్ భరత్ నాయక్, పాత్లావత్ సేవ్య నాయక్, పి. శ్రీను నాయక్, తదితరులు తండా వాసులు పాల్గొన్నారు.

## హెచ్‌సీఎల్ సైక్లోథాన్ హైదరాబాద్ మొదటి ఎడిషన్ విజయవంతం




శేరిలింగంపల్లి, డిసెంబర్ 15 ( నిజం చెపుతాం ) : ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హెచ్‌సీఎల్ సైక్లోథాన్ హైదరాబాద్ మొదటి ఎడిషన్ ఆదివారం రోజు 1,266 మంది పురుషులు, 224 మంది మహిళలతో కలిపి 1,500 మందికి పైగా సైక్లిస్టుల ఉత్సాహభరితమైన ఆనందోత్సాహాల మధ్య ఔటర్ రింగ్ రోడ్‌లో విజయవంతంగా ముగిసింది. తెలంగాణ ప్రభుత్వం సహకారంతో, భారతీయ సైక్లింగ్ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హై-ఎనర్జీ ఈవెంట్‌కు హెచ్‌సీఎల్ గ్రూప్ నుంచి ముఖ్య ప్రతినిధులు -స్ట్రాటజీ, హెచ్‌సీఎల్ గ్రూప్ అధ్యక్షుడు సుందర్ మహాలింగం,, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు బ్రాండ్ స్ట్రాటజీ హెడ్, హెచ్‌సీఎల్ గ్రూప్ రజత్ చందోలియా హెచ్‌సీఎల్ టెక్ డిజిటల్ బిజినెస్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు గ్లోబల్ హెడ్ పవన్ వాడపల్లిబీ హెచ్‌సీఎల్ టెక్ ఎవిపి శివ ప్రసాద్, హెచ్‌సీఎల్ టెక్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నిర్మలా దాట్ల, సీఎఫ్ఐ డైరెక్టర్ వివిన్ సింగ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్నవారు కోకాపేట్ కూడలి నుంచి కొల్లూరు జంక్షన్ వరకు సుందరమైన 23-కిమీ మార్గంలో పలు లూప్‌లలో సైకిల్ తొక్కారు. ఈ సైక్లోథాన్‌కు ఆకర్షణీయమైన మొత్తం ?33.6 లక్షల ప్రైజ్ పూల్ అందించబడింది. సైక్లోథాన్ కోసం భారతదేశంలో ఇది అతి పెద్ద మొత్తం కాగా, దీన్ని ప్రొఫెషనల్ మరియు అమెచ్యూర్ కేటగిరీలలో మొదటి ముగ్గురు పురుష మరియు స్త్రీ ఫినిషర్‌లకు అందించారు. ఈ సందర్భంగా అమెచ్యూర్ ఎంటీబీ రోడ్ రేస్ (23 కి.మీ) విభాగంలో పాల్గొన్న హెచ్‌సీఎల్ గ్రూప్ ప్రెసిడెంట్- స్ట్రాటజీ, సుందర్ మహాలింగం మాట్లాడుతూ "సైక్లింగ్ అనేది మానవ సామర్థ్యాన్ని అన్‌లాక్ చేసేందుకు, పట్టణ స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి శక్తివంతమైన మార్గం అన్నారు. హైదరాబాద్, నోయిడా మరియు చెన్నైలో గత ఎడిషన్లతో సహా హెచ్‌సీఎల్ సైక్లోథాన్‌కు వచ్చిన ఉత్సాహభరితమైన స్పందన నిజంగా స్ఫూర్తిదాయకమని, ఫిట్‌నెస్, సుస్థిరత, సముదాయ స్ఫూర్తిని సాధించడంలో మాతో చేరిన కార్పొరేట్‌లు మరియు ఔత్సాహికులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు..హెచ్‌సీఎల్ సైక్లోథాన్ వృత్తిపరమైన సైక్లిస్ట్‌లకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు వేదికను అందించడంతోపాటు సైక్లింగ్‌ను ఫిట్‌నెస్ క్రీడగా స్వీకరించేలా తదుపరి తరాన్ని ప్రోత్సహిస్తుంది. విజేతలకు అభినందనలు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అందరితో కలిసి, మేము ఆరోగ్యకరమైన, పచ్చని భవిష్యత్తు వైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు.

## పాపిరెడ్డి కాలనీ సమస్యలపై గొంతెత్తిన సాయి నందన్ ముదిరాజ్



శేరిలింగంపల్లి, డిసెంబర్ 15 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం లో పాపిరెడ్డి కాలనీ బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సాయి నందన్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘము యొక్క ఆశయాలు సంఘము యొక్క తీర్మానాలు సంఘము యొక్క సమస్యలు పాపిడి కాలనీలో వీధిలైట్లు ఈ సమస్యల గురించి ముదిరాజ్ సంఘం చర్చించడం జరిగింది ఈ విధంగా మాట్లాడుతూ సాయి నందన్ ముదిరాజ్ సంఘం తరపున ప్రతి దానికి ముందుకు వచ్చి మాట్లాడడం జరుగుతుంది. ఎటువంటి సమస్యలకైనా మా సంఘం ఎప్పుడు మీకు తోడు ఉంటదని చెప్పుకొచ్చారు.

## సీఎం సహాయనిది చెక్కులను అందజేసిన నాయకులు





మాడ్గుల డిసెంబర్ 15 (నిజం చెపుతాం): మండలంలోని పాత బ్రాహ్మణపల్లి గ్రామానికి చెంది నకట్ట శ్రీకాంత్,పందుల కిరణ్, గిరి కొత్తపల్లి గ్రామానికి చెందిన సురిగి భాగ్యమ్మ అనారోగ్యంతో బాధపడుతు కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స పొంది సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను గిరి కొత్త పల్లి గ్రామానికి చెందిన న్యాయవాది ఇట్టే సాయి కుమార్ రెడ్డి బాధితునికి 8500 రూపాయల చెక్కును,పాత బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కట్ట శ్రీకాంత్ కు 16000రూపాయలు, పందుల కిరణ్ కు 15000 రూపాయల చెక్కులను ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జెల్ల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో బాధితులకు ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్, కాంగ్రెస్%ఐ% నాయకులు వెంకటయ్య, రాజమోని ఆంజనేయులు,జెల్ల యాదయ్య,శివ తదితరులు పాల్గొన్నారు.

## మదినగూడ లో ఘనంగా జరిగిన ఓక్ ట్రీ ఇంటర్నేషనల్ స్కూల్ 8వ వార్షికోత్సవం




శేరిలింగంపల్లి, డిసెంబర్ 15(నిజం చెపుతాం):- మదినగూడ లో మంజీరా లైన్ రోడ్ లో 2017లో స్థాపించబడిన ఓక్‌ట్రీ స్కూల్ ఇంటర్నేషనల్, తన 8వ విద్యాసంవత్సరాన్ని జరుపుకుంటుంది, ప్లే గ్రూప్ నుండి గ్రేడ్ 5 వరకు విద్యార్థులకు అందించబడుతుంది. పాఠశాల ప్రాజెక్ట్ - ఆధారిత కార్యాచరణ- ఆధారిత అభ్యాసాన్ని నొక్కిచెప్పే సమగ్ర పాఠ్యాంశాలను అనుసరిస్తుంది, విద్యార్థులు అభివృద్ధి చెందగల డైనమిక్ వాతావరణాన్ని సృష్టిస్తుంది. 16 సంవత్సరాల అనుభవాన్ని తీసుకువచ్చే ప్రిన్సిపాల్ డైరెక్టర్ గాయత్రీ రావు నాయకత్వంలో, పాఠశాల ఒత్తిడి లేని వాతావరణాన్ని నిర్ధారిస్తూ విద్యా నైపుణ్యం కోసం లక్ష్యంగా పెట్టుకుంది. దాని ప్రగతిశీల విధానానికి అనుగుణంగా, పాఠశాల రాబోయే విద్యా సంవత్సరానికి మాంటిస్సోరి తరగతి గదిని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది, ఇది మరింత పెంపొందించే అభ్యాస స్థలాన్ని అందిస్తోంది. ఓక్‌ట్రీ లోని పాఠ్యాంశాలు సంతులిత విద్యను అందిస్తాయి, శాస్త్రీయ పాశ్చాత్య నృత్యం, యోగా కుంగ్‌ఫు వంటి పాఠ్యేతర కార్యకలాపాలతో విద్యావేత్తలను కలపడం. విద్యార్థులు వారి మొత్తం అభివృద్ధిని ప్రోత్సహించే ఆనందకరమైన, ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా అన్వేషించడానికి ఎదగడానికి ప్రోత్సహించబడ్డారు. డిసెంబర్ 14న, పాఠశాల తన 8 వ వార్షికోత్సవాన్ని నిర్వహించింది, ప్లేగ్రూప్ నుండి గ్రేడ్ 5 వరకు విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించే ఒక శక్తివంతమైన కార్యక్రమం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అపర్ణ సురభి విచ్చేశారు. పిల్లలను శ్రద్ధగా, అంకితభావంతో పెంచడం, అలాగే పిల్లల విలువలను రూపుమాపడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంత ముఖ్యమో అనే అంశంపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేసిన అపర్ణ సురభి రాబోయే విద్యా సంవత్సరంలో మాంటిస్సోరి పద్ధతిని ప్రవేశపెట్టే ప్రణాళికలను ప్రిన్సిపాల్ గాయత్రీ రావు పంచుకున్నారు. ప్రిన్సిపాల్ డైరెక్టర్ గాయత్రి రావు మాట్లాడుతూ.. భవిష్యత్తులో 10వ తరగతి వరకు విస్తరించే తరగతులతో పాఠశాల ఆఫర్లను విస్తరించాలనే ఉద్దేశ్యాన్ని వెల్లడించారు. ఈ విస్తరణ అభ్యాసాన్ని మరింత మెరుగుపరచడానికి వినూత్నమైన ఆకర్షణీయమైన బోధనా పద్ధతులను తెస్తుంది. అనుభవం బలమైన పునాది సమగ్ర అభివృద్ధికి నిబద్ధతతో, ఓకే ట్రీ స్కూల్ ఇంటర్నేషనల్ రాబోయే సంవత్సరాల్లో నిరంతర విజయానికి సిద్ధంగా.

## పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి

### - జిల్లా ఆర్యవైశ్య రాజకీయ చైర్మన్ తాటికొండ సీతయ్య



తుంగతుర్తి ప్రాతిని డిసెంబర్ 15 నిజం చెపుతాంస్వాతంత్ర ఉద్యమంలో ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో అహర్నిశలు కృషి చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని ఆర్యవైశ్య సంఘం రాజకీయ చైర్మన్ తాటికొండ సీతయ్య అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ వెంట నడిచి సత్యాగ్రహములో పాల్గొని ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా నిరాహార దీక్ష చేపట్టి రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశానని కొనియాడారు.కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఈగ లక్ష్మయ్య మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పోలవరపు సంతోష్ ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న గోపారపు సత్యనారాయణ బుద్ధా వీరన్న మహిళా అధ్యక్షురాలు తల్లాడ సూర్య కళ తల్లాడ బిక్షం తల్లాడ కేదారి తల్లాడ శ్రీహరి తల్లాడ శ్రీను బండారు నాగన్న రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## వెంకన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు తూముల సురేష్ రావు



పెన్ పహాడ్ డిసెంబర్ 15 నిజం చెపుతాం: మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కుక్కడపు గోవర్ధన్, నాగరాజు తండ్రి వెంకన్న అనారోగ్యంతో చనిపోగా ఆదివారం ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్ రావు పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకన్న పార్టీ కార్యక్రమాలలో చాలా చురుకుగా పాల్గొనే వాడని అతని మరణం పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు ఇంటికి పెద్ద దిక్కు చనిపోవడం ఆ కుటుంబానికి తీరని లోటు అని వెంకన్న కుటుంబానికి ఎల్లవేళలా తోడుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు ఒగ్గు దేవయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా శివ నాయక్,ఏపూరి నగేష్, నారాయణ కృష్ణారెడ్డి, దామోదర్ రెడ్డి,పాపి రెడ్డి, ఇంద్రయ్య,రామ్ రెడ్డి,వీరయ్య,వెంకన్న, యాదగిరి రాంచంద్రు, లింగయ్య, నాగయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వ మానవాళికి దిక్సూచి భగవద్గీత



### - శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి
### - పేటలో భక్తి శ్రద్ధలతో సహస్ర గళ గీతార్చన

సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 15 నిజం చెపుతా%శీ%భగవద్గీత మత గ్రంధం కాదని సర్వ మానవాళికి దిక్సూచి భగవద్గీతే అని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి భక్తులకు ఉపదేశించారు. దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రవి మహల్లో ఏర్పాటు చేసిన సహస్రగళ గీతార్చన కార్యక్రమంలో స్వామిజీ పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రవచించారు. భగవద్గీత మత గ్రందం కాదని, సుమారు 5200ల సంవత్సరాల క్రితం శ్రీకృష్ణుడు బోదించినదే భగవద్గీత అని, అప్పుడు భూమిపై ఏ మతం లేదన్నారు. భగవద్గీత, రామాయణంలపై ప్రతి హిందువు తమ పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. భగవద్గీతను పారాయణం చేసుకుంటూ భగవంతుని వైపు మన జీవితాన్ని పయనింపజేయాలన్నారు. అనంతరం భక్తులచే భగవద్గీత సహస్ర గళ గీతార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయాలు ధార్మిక సంస్థల ఐక్య వేదిక నిర్వాహకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీదర్ కుమార్, తోట శ్యాంప్రసాద్, కర్నాటి రవి, గట్ల సోమయ్య, నాగవెల్లి ధశరథ, బ్రహ్మదేవర సోమయ్య, మొరిశెట్టి రామ్మూర్తి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## అఖిల భారత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలోమాలల సింహ గర్జన



### - దగ్గుపాటి బాబురావు

హుజూర్ నగర్ డిసెంబర్ 15 నిజం చెపుతాం హుజూర్ నగర్ నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు అధ్యక్షతన ఆంధ్ర కి బయలుదేరిన తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా,హుజూర్ నగర్ నియోజకవర్గం మాల కుటుంబ సభ్యులు అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించినలి తర్వాత హాలో లిమాల ఛలో గుంటూరు మాలల సింహగర్జన కి నేడు హుజూర్ నగర్ నియోజకవర్గ 7 మండలాలు 2 లిమున్సిపాలిటీ నుంచి 14 వెహికల్ మన మాల కుటుంబ సభ్యులకు పదివేకిల్లో బయలుదేరడం జరిగింది కదం తొక్కిన మాల సింహలు నడవర మాల నడుము కట్టర మాల అంటున్న మాల సింహాలు... గుంటూరు సభను లివిజయవంతం చేసుకుందాం అంటూ బయల్దేరిన వారు యువ నాయకత్వం మరియు ,మండల అధ్యక్షుడు కామల్ల రాజా, కోల్లపూడి కళ్యాణ్, ఉండేటి నగేష్, గొబ్బె రాము, ఇట్టి మల్ల వినోద్, కోల్లపూడి ప్రవీణ్,ఉదరి రంజిత్,ఉండేటి బాబు,పాశం రాము,ఉండేటి ప్రవీణకోల్లపూడి సాగర్,మాడుగుల దశరథ్,పత్తిపాటి రాజు బొల్లెద్దు అంబేద్కర్ బయలుదేరడం జరిగింది

## సజావుగా మొదటి రోజు గ్రూప్ టు పరీక్షలు

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 15 నిజం చెపుతాం:సూర్యాపేట జిల్లా లో ఆదివారం రోజు ఉదయం జరిగిన గ్రూప్-2 పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్షకు జిల్లాలోని 49 పరీక్ష కేంద్రాల్లో16857 అభ్యర్థులకు గాను (8608)మంది అభ్యర్థులు పరీక్షకు (51.06%)హాజరయ్యార,8249 మంది అభ్యర్థులు ఆబ్సెంట్ అయ్యారని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. మధ్యాహ్నం జరిగిన పేపర్2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్షకు 16857 అభ్యర్థుల గాను(8570 ) (50.83%)మంది అభ్యర్థులు హాజరయ్యారని,(8287 )మంది గైర్ హాజరయ్యారని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అదనపు ఎస్పీ నాగేశ్వరరావు




సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 15 నిజం చెప్తా%శీ%: ఆదివారం గ్రూప్ %××% రాత పరీక్ష కు సంభందించిన జిల్లా కేంద్రంలో ని పరీక్షా కేంద్రాలను అదనపు ఎస్పి నాగేశ్వరరావు పరిశీలించారు. పరీక్షా సరళిని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ను పర్యవేక్షణ చేశారు. జిల్లా కేంద్రంలో గల ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలు, బిసి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. అదనపు ఎస్పీ నాగేశ్వరరావు వెంట రూరల్ సిఐ రాజశేఖర్, ఎస్సై బాలునాయక్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ హయాంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీఠ



కోదాడ, డిసెంబర్ 15(నిజం చెపుతాం) కోదాడ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుడిబండ, తొగర్రాయి కాపుగల్లు, చిమిర్యాల, మంగలి తండ గ్రామాల్లో సుమారు మూడు కోట్లతో చేపట్టిన ఆర్ అండ్ బి రోడ్లు గ్రామ పంచాయతీ భవనం శంకుస్థాపన, సొసైటీ గోడౌన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తం పద్మావతి మాట్లాడుతూ కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం అధిక నిధులు మంజూరు చేయిస్తానన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు సమకూర్చి నియోజకవర్గం అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్రావు, జిల్లా గ్రంధాలయం చైర్మన్ వంగవీటి రామారావు, సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, కొండ సైదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి, ఇర్ల సీతారాంరెడ్డి, సతీష్, పిఎసిఎస్ చైర్మన్లు, సూర్యం, కొత్త రఘుపతి, మాజీ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, అమరనేని వెంకటేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.